తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
31 ఆగస్టు 2025
పేజీలు : 08
Follow :

# రెండు రోజుల్లో రోడ్డు పనులు సరిచేయాలి

## టాక్లి, కిరుగుల్ వరద ప్రభావిత ప్రాంతాల గ్రామాలలో జిల్లా డిప్యూటీ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పర్యటన



**బాసర, ఆగస్టు 30 (జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా బాసర మండలంలోని తాకిలి గ్రామంలో గత రెండు రోజులుగా దంచి కొట్టిన వానలకు వరద ఉధృతి తో గ్రామం ప్రధాన రహదారి పూర్తిగా రాకపోగులు నిలిచిపోయాయి. ఇందులో భాగంగా జిల్లా డిప్యూటీ కలెక్టర్ శనివారం కిరుగుల్ టాక్లి గ్రామాలకు సందర్శించి అక్కడి పరిస్థితులను గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టాక్లి గ్రామంలో ప్రధాన రహదారి పూర్తిగా కొట్టుకుపోవడంతో రహదారిని పరిశీలించి నష్టపోయిన రైతులతో మాట్లాడి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వ సహాయం తప్పకుండా అందిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం టాకిలి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి అక్కడున్న సమస్యలను తెలుసుకూని సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు. అలాగే గ్రామ సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామంలో ఎన్నో సమస్యలు నెలకొన్నప్పటికీ ప్రభుత్వ దృష్టికి తీసుకు రాకపోవడం, ప్రజల సమస్యలను తెలుసుకోక పోవడం చాలా తప్పు అని వారి ఆగ్రహించారు. గ్రామస్తుల సైతం గ్రామంలో సమస్యలను తెలియజేసినప్పటికీ మాకు ఏ రకమైన సహాయాలు జరుగుతలేవని ఆయన దృష్టికి తీసుకొ చ్చారు. రెండు రోజులుగా గ్రామానికి రావడానికి రోడ్డు లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతుంటే అధికారులు వెంటనే స్పందించి రెండు రోజుల్లో రహదారిని సరి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లోని అనేక సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడంతో రోడ్డుతో పాటు పాఠశాల భవన నిర్మాణము, సదుపాయాలను, బైపాస్ రోడ్డు హనుమాన్ ఆలయం వరకు నిర్మించే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి ఉద్యానవనం గురించి అక్కడి గ్రామ సెక్రెటరీని అడిగి నన్ను సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో గంగా సింగ్, నాయకులు మాధవరావు, శంకర్, ప్రకాష్, యోగేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**కాళేశ్వరం, ఆగస్టు 31 (జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లా లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ విజయ లక్ష్మీ కాళేశ్వరం లోని గిరిజన ఆశ్రమ పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించి స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ లను మరియు హాజరు పట్టికలను పరిశీలించారు. తదుపరి విద్యార్థుల ముఖాముఖి లో పాఠశాల లో వసతి మరియు భోజన సౌకర్యాలపై మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే మీరందరూ కష్టపడి చదువుకోవాలని సూచించారు. భవిష్యత్తులో విద్యార్థులు ఏమి కావాలని అనుకుంటున్నారని వారితో మాట్లాడారు. ఈ ఆకస్మిక పర్యటన లో అడిషనల్ కలెక్టర్ వెంట ఎంపీడీవో రవీంద్రనాథ్ , ఎంపీఓ ప్రసాద్ , పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, పాఠశాల వార్డెన్ దేవి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగినది.



# నేడు సింగరేణి భద్రతా ప్రధానోత్సవం

- **రక్షణతో కూడిన ఉత్పత్తి ప్రధాన లక్ష్యం**
- **సేఫ్టీ జి.ఎం. చింతల శ్రీనివాస్**

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 30 (జనంసాక్షి):** సింగరేణిలో రక్షణతో కూడిన ఉత్పత్తి ప్రధాన లక్ష్యమని సేఫ్టీ జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అన్నారు. నేడు మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఎం.ఎన్.ఆర్ గార్డెన్ లో నిర్వహించే 55 వ వార్షిక భద్రత పక్షోత్సవాల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను శ్రీరాంపూర్ జి.ఎం. ఎం.శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. గత సంవత్సరం సింగరేణి వ్యాప్తంగా డిసెంబర్ నెలలో నిర్వహించిన భద్రత పక్షోత్సవాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేయబడని, అలాగే ఉదయం 10 లకు ఉన్నతాధికారులతో సేఫ్టీ మీటింగ్ నిర్వహించబడునని తెలిపారు. కార్మికులు, ఉద్యోగులు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉజ్వల థా, చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం, సింగరేణి డైరెక్టర్లు, యూనియన్ నాయకులు, ఉన్నతాధికారులు హాజరవుతారని తెలిపారు. ఆయన వెంట శ్రీరాంపూర్ సింగరేణి అధికారులు, ఉద్యోగులు ఉన్నారు.

# వాగు ఉప్పొంగి వరదనీరు చేరిన కుటుంబాలకు పరామర్శ

- **సిపిఎం రాష్ట్ర నాయకులు ఉడుత రవీందర్**



**దస్తూరాబాద్, ఆగస్టు 30 (జనంసాక్షి):** మండలంలోని బుట్టాపూర్ గ్రామంలోని వాగు ఉపొంగడంతో 20 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత పాలకుల అనాలోచిత చర్యతో ఈ వాగు పై కల్వర్టు నిర్మించారు. రెండు పైపులు మాత్రమే వేసి కట్టడం వలన ఈ పరిస్థితి వచ్చిందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నిర్మల్ జిల్లా పార్టీ ఇన్చార్జి ఉడుత రవీందర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ వాగు పై బ్రిడ్జి నిర్మించాలని, వరద వలన నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వపరంగా తక్షణ సహాయం అందించాలని అన్నారు. ఇప్పటికే గోదావరి తీర ప్రాంతంలో గోదావరి ఉప్పంగడంతో మునిగిపోయిన వారి పొలాలకు జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. అనంతరం వరదతో ముంపునకూ గురైన వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్, బొమ్మెన సురేష్, ఖానాపూర్ ఏరియా కమిటీ సభ్యులు డాకూర్ తిరుపతి, గ్రామ శాఖ కార్యదర్శి శంకర్ ప్రసాద్ గ్రామ నాయకులు కే శ్రీనివాస్, మామిడి తిరుపతి, కొండయ్య, మోడపు రాజేందర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బల్గూరి రజిత పాల్గొన్నారు.

# తండావాసులకు తప్పని తిప్పలు

- **ఒకవైపు బురద.. మరోవైపు జంతువుల కాళేబరాలు**
- **పట్టించుకోని అధికారులు**



వార్త మెయిన్ 7లో

**మరిపెడ ఆగస్టు 30 (జనంసాక్షి) :** మరిపెడ మండల కేంద్రంలో మున్సిపాలిటీ పరిధిలోని కొత్త తండా మరియు ఉల్లేపల్లి గ్రామపంచాయతీ శివారు బోడ తండా కు వెళ్లడానికి తండావాసులకు తిప్పలు తప్పడం లేదు మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం నుండి మార్కెట్ రోడ్ మీదుగా కొండ సముద్రం కట్టపై వెళ్లే మార్గం లో చినుకు పడితే కనీసం కాలు పెట్టడానికి కూడా వీలు లేకుండా రోడ్డు తయారవుతుంది

## ఉపకరణాల పంపిణీకి నిర్ధారణ శిబిరం



బెల్లంపల్లి, ఆగస్టు 30, (జనంసాక్షి): దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీకి రేపు బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ హై స్కూల్లో నిర్ధారణ శిబిరం నిర్వహించనున్నట్లు నెన్నెల ఎంఈఓ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. 0 నుంచి 18 సంవత్సరాల లోపు దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణాల పంపి ణీకి నిర్ధారణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ హై స్కూల్లో ఈ శిబిరం ఏర్పాటు చేస్తున్న ట్లు తెలిపారు. నిర్ధారణ శిబిరానికి మండలంలోని దివ్యాంగ విద్యార్థులు హాజరుకావాలని తెలిపారు. ఈనిర్ధారణ శిబిరంలో నడవలేని విద్యార్థులకు వీల్ చైర్లు, ట్రై సైకిళ్ళు, వినికిడి లోపం కలిగిన విద్యార్థులకు వినికిడి యం త్రాలు, అంధత్వం కలిగిన విద్యార్థులకు బ్రెయిలీ కిట్స్, మానసిక దివ్యాం గులకు పదివేల రూపాయల ఆట వస్తువులు, ఎంఆర్ కిట్ అందిస్తున్నట్లు వి వరించారు. ఉపకరణాలు అవసరమున్న విద్యార్థులు ఆధార్ కార్డు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, డాక్టర్ చే ధ్రువీకరించబడిన సదరం సర్టిఫికెట్, రేషన్ కార్డు, యుడిఐడి కార్డు తీసుకొని రావాలన్నారు. దివ్యాంగ విద్యార్థుల నిర్ధారణ శిబిరానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రత్యేక అవసరాలు ఉపాధ్యాయులు కంకణాల మల్లన్న 8185939484, బి.రమేష్ 9652288107 సంప్రదించాలన్నారు.

## వినాయక సాగర్ వద్ద నిమజ్జనానికి ఏర్పాట్లు



నిర్మల్ టౌన్,ఆగస్టు30,(జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని బంగల్ పేట్ వినాయక్ సాగర్ వద్ద మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని శానిటరీ ఇన్స్పెక్టర్ దేవిదాస్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు చుట్టూ పక్కల బారికేడ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. పరిసర ప్రాంతాల్లో శానిటేషన్, పనులు,పిచ్చిమొక్కలు తొలగించామని, గత మూడు రోజులుగా పారిశుద్ధ్య కార్మికులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారని ఆయన తెలిపారు.

## ఇంటర్ ప్రవేశాలకు గడువు పొడిగించాలి

ఖానాపూర్ ఆగస్టు 30 (జనంసాక్షి): ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు కళాశాలలో ప్రవేశానికి సంబంధించి గడువు తేదీని పొడిగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఒక కళాశాలలో చేరి మరో కళాశాలకు మారాలంటే డిలీట్ ఆప్షన్ ఆగస్టు 30 తో ముగిసింది. ఇప్పటికి ఏ కళాశాలలో చేరని, ఒక కళాశాలలో చేరి మరో కాళాశాలకు మారాలని ఉన్న విద్యార్థులకు ఇబ్బందిగా మారడంతో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారులు స్పందించి ప్రవేశ గడువును పెంచాలని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఆరంభమైన నిమజ్జన ఉత్సవాలు

– ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు



ఖానాపూర్ ఆగస్టు 30 (జనంసాక్షి): పూజలలో ప్రథమ పూజితుడు శ్రీ సిద్ధి వినాయక గణేష్ మహారాజ్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమై మూడవ రోజుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో శనివారం స్థానిక ప్రైవేటు పాఠశాల రక్ష గురుకుల్ విద్యాలయ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహ నిమజ్జన మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద చిన్నారుల నృత్యాలు అలరించాయి. పలువురు చూపరులను ఆకట్టుకున్నాయి. శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో అత్యంత హాయ్ భాగంగా ఉత్తరవాహిని గోదావరి తీరం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాకేష్‌తో పాటు సిబ్బంది, పాల్గొన్నారు.

# చౌకబారు రాజకీయాలు మానుకోవాలి

- ప్రెస్ క్లబ్ పర్వతగిరి కమిటీ
- జర్నలిస్టులకు వెంటనే క్షమాపణ చెప్పాలి



పర్వతగిరి ఆగస్టు 30(జనంసాక్షి) : పర్వతగిరి మండలంలోని ఏబీ తండా శివారు ఉట్టి తండాలో యూరియా దొరకడం లేదని రైతు ఎకరంన్నర పత్తి పంటను తొలగించిన ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారగా దాని ఆధారంగా మండలంలో ఉన్న అన్ని పత్రికలు, టీవీ ఛానళ్లు వార్తను పరచురణ చేశారని దానికి అనుగుణంగా ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పేరు చెబుతూ వారి ఆదేశాల మీద ప్రముఖ దినపత్రిక జర్నలిస్టు అసత్య ప్రచారం చేశారని పేరును సంబోధిస్తూ సోషల్ మీడియాలో పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగేలా కాంగ్రెస్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు పేరుతో ఓ ప్రకటన విడుదల చేశారని దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు ముదురుకోల నాగరాజు మరియు కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొందరు కేవలం స్థానికంగా పనిచేసే ఓ పత్రిక రిపోర్టర్ వాళ్లే ఇదంతా చేయించారని, యూరియా కొరత లేదని పేర్కొంటూ పత్రికతో పాటు విలేకరిని టార్గెట్గా చేసుకొని నిందించడం తగదని ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే పత్రికలపై లేనిపోని ఆరోపణలు చేయడం అసంమజసమన్నారు. గతంలో ఇసుక అక్రమ మట్టి రవాణాలలో సంబంధిత అధికార పార్టీ నేత పాత్ర ఉన్న ప్రశ్నించినందుకు విలేకరులపై అక్రమ కేసులు పెట్టించే ప్రయత్నం చేశారని అక్కడ విలేకరుల నుండి ఎలాంటి తప్పు జరగలేదని తెలిసి పోలీసులు కేసు నమోదు చేయకుండా విరమించుకున్నారని తెలిపారు. యూరియాను ప్రజలకు సక్రమంగా సరఫరా చేయాల్సిన బాధ్యత ఉన్న సంబంధిత వ్యవసాయ అధికారులను వెనుకేసుకుంటూ వారు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి ఏండ్లుగా... గత ప్రభుత్వం ఉన్నప్పుడు మరియు ప్రస్తుత ప్రభుత్వం లో ఇక్కడ పనిచేస్తున్నా.... రైతుల పట్ల ఆలోచించని అధికారులకు వస్తారు పలుకుతూన్నారనే ఆరోపణలు మండలంలో వెల్లివిరుస్తున్నాయి. వ్యవసాయ అధికారులు ఏళ్లుగా మండలంలో పాతుకుపోయిన ఇదే కొందరు నాయకులు వారిని వెనుకేసుకొస్తున్నారనే అబండాలు మూట కటుకొని ఉన్నారు. ఇప్పటికైనా సదరు సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన పోస్టులను డిలీట్ చేయాలని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని పర్వతగిరి మండల ప్రెస్ క్లబ్ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొల్లూరు నాగరాజు,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సంతోష్,ఉపాధ్యక్షులు కరిమిల్ల దుర్గారావు షేక్ అజీమ్, కోశాధికారి నాగుల రాజు, శనిగరం రంజిత్,గద్దం కరుణాకర్,దొడ్డ రమేష్, మహమ్మద్ రఫీ, మునిగె శ్రీకాంత్,నాగపురి రాజా గౌడ్, అనుమాండ్ల దేవేందర్,ఇస్లావత్ దేవేందర్, భూక్య ప్రవీణ్, జై భీమ్ రఘు ముదురుకోల మనీష, పాల్గొన్నారు.

# నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు చేయండి

– కమిషనర్ తో కలిసి నగర పరిధిలో పలు నిమజ్జన ప్రాంతాల పరిశీలన

వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 30(జనంసాక్షి): నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా పరిధి లోని బెస్తం చెరువు ఉర్సు చెరువు బంధం చెరువు ప్రాంతాల్లో నిమజ్జన ఏర్పాట్లను.కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి క్షేత్ర స్థాయి లో సందర్శించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిమజ్జనం ప్రశాంతం గా జరిగేలా బల్దియా తరపున అన్ని ఏర్పాట్లు చేయాలని ట్రాష్ కలెక్టర్ యంత్రం ద్వారా చెరువుల్లో కొనసాగుతున్న పూడిక తీత గుర్రపు డెక్క తొలగింపు పనులను ఇరువురు పరిశీలించారు. ఇరిగేషన్ వారి సహకారం తో పగడ్బందీ గా ఏర్పాట్లు చేయాలని అన్నారు. బల్దియా ద్వారా రహదారులపై గ్రావెల్, తగినంత లైటింగ్,, శానిటేషన్ లో భాగం గా ఎప్పటికపుడు నిమజ్జన పరిసరాలు శుభ్రం గా ఉండేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండు చందన పూర్ణ చందర్, అరుణ విక్టర్ మరుపల్ల రవి, మానస, రాంప్రసాద్, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఏం హెచ్ ఓ డా.రాజేష్, ఇరిగేషన్ ఈ ఈ శంకర్, బల్దియా ఈ ఈ లు సంతోష్ బాబు, మాధవి లత, డి ఈ లు రవికిరణ్ సతీష్ రాగి శ్రీకాంత్ ఇరిగేషన్ డి ఈ మధుసూదన్ పాల్గొన్నారు.

## కాల్ నాయక్ తండాలో పౌర హక్కుల దినోత్సవం




చెన్నారావుపేట, ఆగస్టు 30 (జనంసాక్షి): మండలంలోని కాల్ నాయక్ తండ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవంను నిర్వహించారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పౌర హక్కుల దినోత్సవంను పురస్కరించుకొని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ రజిని పాల్గొని పౌర హక్కుల గురించి వివరించారు. సమాజంలో అందరూ సమానమేనని ఎవరిని చిన్న చూపు చూడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భద్రయ్య, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మల్లమ్మ, ఏపీఓ అరుణ, పంచాయతీ కార్యదర్శి వికాస్, జూనియర్ అసిస్టెంట్ మహమ్మద్ అంజాద్ ఖాన్, అంగన్వాడీ టీచర్ కుంద, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనోత్సవ ప్రదేశాలను పరిశీలించిన అధికారులు

శాయంపేట, ఆగస్టు 30 (జనంసాక్షి): శాయంపేట మండలంలోని గణేష్ నిమజ్జన ప్రదేశాలైన ప్రగతి సింగారం ,దేవుని చెరువును శాయంపేట అధికారులు పరిశీలించారు. అక్కడ కావాల్సిన వసతుల గురించి సంబంధిత అధికారులు చెప్పడం జరిగినది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సత్యనారాయణ ఎంపీడీవో పణిచంద్ర ,ఎస్సై పరమేశ్వర్, విద్యుత్ శాఖ ఏఈ చందూ లాల్, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## దాతల కోరిక మేరకు అన్నదానం



బెల్లంపల్లి, ఆగస్టు 30, (జనంసాక్షి): బెల్లంపల్లి పట్టణం కాంటా చౌరస్తా వద్ద శనివారం దాతల కోరిక మేరకు అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 345వ సారి వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బెల్లంపల్లి బ్రాంచ్ సహకారంతో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టు మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్ హనుమండ్ల మధుకర్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరికో ఆకలి తీరుస్తూ 345వ సారి అన్నదానం నిర్వహించమన్నారు. యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు, బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేశామన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిం దన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సిబ్బంది ఆముదల నరసింహారావు బ్రాంచ్ మేనేజర్, పల్లా శివకృష్ణ, సిరికొండ రమేష్, తీగలు సాయి కుమార్, తక్కల సాయికుమార్, రవితేజ, శ్రీకాంత్, కట్ల రాజేష్ , సుమంత్, మహేష్ అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, మిట్టపెల్లి మల్లేష్, చెందుపట్ల లింగమూర్తి పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలి



**గూడూరు,ఆగస్టు30(జనంసాక్షి):**విద్యుత్ ప్రమాదాల పట్ల రైతులు జాగ్రత్తలు వహించాలని డివిజనల్ ఇంజనీర్లు పి.విజయ్,హీరాలల్ అన్నారు.శనివారం గూడూరు మండలం మచ్చర్ల గ్రామంలో పొలంబాట కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పి.విజయ్,హీరా లాల్ హాజరై మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల పట్ల రైతులు పలు జాగ్రత్తలు పాటించాలని,వ్యవసాయ పొలాల దగ్గర స్టార్టర్ లకు మోటార్ లకు ఎర్తింగ్,అలాగే ఇంటి దగ్గర కూడా ఎర్తింగ్ చేసుకోవాలని తెలిపారు.బట్టలు ఆరవేయడానికి ఐరన్ వైర్ ఉపయోగిం చకూడ దని,మచ్చర్ల గ్రామంలోనీ రైతులకి ఉన్నటు వంటి విద్యుత్ సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేలా ఏఈ కి సలహాలు,సూచనలు అందించారు.ప్రస్తుత వర్షాకాలంలో చెట్లు విరిగి లైన్ ల మీద పడడం,లైన్ తెగి కింద పడిపోయినప్పుడు వెంటనే రైతులు తమ లైన్మెన్ లకు,ఏఈ కి సమాచారం అందించాలని కోరారు.విద్యుత్ ప్రమాదాల సమయంలో విద్యుత్ టోల్ ఫ్రీ నంబర్ 1912 ఉపయోగించుకోవా లని తెలిపారు. గూడూరు సెక్షన్ లో పనిచేస్తున్న ఇంజనీర్లకు,విద్యుత్ సిబ్బందికి విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కె.కవిత ఏడిఈ లు,ఎస్.లక్ష్మణ్,సబ్ ఇంజనీర్,ఇతర విద్యుత్ సిబ్బంది యాకయ్య, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పర్వతగిరి ఆగస్టు 30: (జనం సాక్షి)**వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం ఏబి తండా గ్రామపంచాయతీ పరిధిలోని లిఉట్టి తండా కు చెందిన భూక్యా బాలు నాయక్ అనే రైతులి తనకు ఉన్న భూమి లో పత్తి పంట సాగు చేస్తున్నారు గత నెల రోజులు గా యూరియా దొరకకపోవడంతో మనోవేదన గురై ఆత్మహత్య ప్రయత్నం చేయగా తన భార్య, గ్రామస్తులు కలిసి ఆపారు తన గోడు దయన్నకి తెలియాలని దయన్న రావాలని లేనిపక్షంలో తాను ఆత్మ హత్య చేసుకుంటానని అనగా ఈ విషయం తెలుసుకున్న లిమాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు తక్షణమే రైతు వ్యవసాయ పంట వద్దకు వచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:వ్యవసాయ క్షేత్రానికి కి వెళ్లి రైతు దీన స్థితి కి చలించి వరంగల్ కలెక్టర్ కి ఫోన్ చేసి రైతుల బాధలు తెలియజేసి తక్షణమే రైతులకు యూరియా ఇవ్వాల్సిందిగా కోరారు ప్రజాపాలన అని ప్రజలని ఈ ప్రభుత్వం ప్రజలని రాక్షసులు గా వేదిస్తున్నారని కెసిఆర్ హయాంలో రాజులుగా బ్రతికిన రైతులు ఈ రోజు యూరియా దొరకక తన పంటపొలాన్ని నాశనం చేసుకునే పరిస్థితి వచ్చింది.ఒకప్పుడు తెలంగాణ లో రైతు రాజ్యంగా ఒక వెలుగు వెలగగా నేడు రాక్షస రాజ్యం నడుస్తుంది.ఎరువుల సరఫరా లో అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అయింది.నాడు కెసిఆర్ హయాంలో 6 నెలల ముందే ఎరువులు నిలువ చేసి రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసే వారు కానీ ఈ ప్రభుత్వానికి ముందు చూపులేక రైతులను ఆగం చేస్తున్నారు.రైతులకోసం నాడు కెసిఆర్ కరెంట్ కోతలు లేకుండా, సాగునీరు సమస్యలు రాకుండా ఎరువుల కొరత లేకుండా చేస్తే ఈ దూర్మార్గపు ప్రభుత్వం అన్నింట్లో ముందు చూపు లేక బంగారు తెలంగాణగా ఉన్న రాష్ట్రాన్ని కనీసం బతుకుదెరువు కూడా లేకుండా చేస్తుంది ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి సాగునీరు అందక మరియు యూరియా కొరతతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 20 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు వీరితోపాటు ఈ కార్యక్రమంలో లినర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పర్వతగిరి మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు సొసైటీ చైర్మన్ ఎం మనోజ్ గౌడ్ మాజీ జిల్లా రైతు బంధు సభ్యులు చింతపట్ల సోమేశ్వర్లి రావు, మాజీ ఎంపీటీసీలు లిమాడుగుల రాజు కాటోజ్ రాజు కరిమిక్క మోహన్ రావులి మాజీ సర్పంచ్లు ఏర్పుల శ్రీనివాస్ అమడగని రాజు,బానోత్ వెంకన్న,ఉప సర్పంచ్ ధర్సోజ్ దేవేందర్ చారి, భూక్యా వీరన్న,మండల నాయ కులు జీడీ గట్టయ్య, జీడీ ప్రసాద్, దబ్బేట నరేష్, చిన్నపెల్లి అజయ్ సోషల్ మీడియా నాయకులు రైతులు తథితరులు పాల్గొన్నారు

# అపోహాలు వద్దు నానో యూరియా వల్ల లాభాలు అధికం

### వ్యవసాయ అధికారి గంగా జమున



**శాయంపేట, ఆగస్టు 30 (జనం సాక్షి)**శాయంపేట మండల వ్యవసాయ అధికారి గంగా జమున రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ వానాకాలం సీజన్ కు గాను ఇప్పటివరకు పిఏసిఎస్ శాయంపేట ద్వారా, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాల ద్వారా, ఓ డి సి ఎం ఎస్ ల ద్వారా మరియు ప్రైవేటు డీలర్ల ద్వారా 1235 టన్నుల యూరియా శాయంపేట మండలానికి అందించడం జరిగింది, ఇదే కాకుండా 750 లీటర్ల నానో యూరియా కూడా రైతులకు అందించడం జరిగింది. ఇంకా 473 లీటర్ల నానో యూరియా మండలంలో గల వివిధ షాపులలో అందుబాటులో ఉంది. ఒకటి రెండు రోజుల్లోప్రగతి సింగారంలో గల ఆగ్రోస్ రైతు సేవా కేంద్రానికి 20 టన్నుల యూరియా, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం శాయంపేటకు 20 టన్నుల యూరియా, సాయి ఫెర్టిలైజర్స్ శాయంపేటకు 15 టన్నుల యూరియా మరియు గట్ల కనపర్తి లో గల శ్రీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపుకు 5 టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉంచడం జరుగుతుంది.కావున మండలంలో గల రైతులు యూరియా విషయంలో కంగారు పడవలసిన అవసరం లేదు. ఈ యూరియా పంపిణీ అవగానే మళ్ళీ యూరియా తెప్పించడం జరుగుతుంది అని వ్యవసాయ అధికారి తెలిపారురైతు సోదరులకు విజ్ఞప్తి ఏమనగా ఇప్పుడు పత్తిలో వేయబోయే రెండవ దఫా లేదా మూడవ దఫా నానో యూరియా వాడవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము అన్నారు. నానో యూరియా వల్ల లాభాలు అనేకసార్లు వివరించడం జరిగింది . అపోహాలు తీసివేసుకొని నానో యూరియాని వాడవలసిందిగా కోరుచున్నాము అని తెలిపారు.

# ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ గణేషుని నిమజ్జనం



**బెల్లంపల్లి, ఆగస్టు 30, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుణ్ణి శనివారం నిమజ్జనం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మూడు రాత్రులు పూజలందుకున్న గణేశుని నిమజ్జనం వైభవంగా జరిగింది. పట్టణంలోని ప్రధాన వీదుల గుండా మేళా తాళలతో, బాజా భజంత్రిలతో, లంభోదరుని శోభయాత్ర నిర్వహించారు. శోభయాత్ర అనంతరం స్థానిక పోచమ్మ చెరువులో నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, నెన్నెల మండల కాంగ్రెస్ నాయకుడు తోట శ్రీనివాస్ పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కలుషిత మంచినీరు పై వినతి పత్రం అందజేత



**భూపాలపల్లి, ఆగస్టు 30 (జనం సాక్షి):**భూపాలపల్లి పట్టణంలో కలుషితమైన మంచినీరు సర ఫరా కావడం వలన నీరు తాగి ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రి చేరుతున్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో కలుషిత మంచినీరు త్రాగి అనారోగ్య పాలవుతున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని బీజేపీ అర్బన్ అధ్యక్షుడు గీస సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ మేనేజర్ కీ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్ హాజరై మాట్లాడుతూ.. కలుషితమైన నీరు త్రాగడం వల్ల ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని అన్నారు , ప్రజా సమస్యలపై మున్సిపల్ కార్యాలయం మేనేజర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. మిషన్ భగీరథ నుండి వస్తున్నటువంటి మరికి నీరు వల్ల అనారోగ్యానికి గురవుతున్నారని వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని పట్టణంలో అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బట్టు రవి, తాటి కంటి రవికుమార్, జోరు కృష్ణ బండారు, లోకేష్ ,దేవరకొండ వెంకటేష్ ,తాండ్ర హరీష్, దేవరకొండ ప్రశా ంత్, స్వామి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జన మహోత్సవానికి ముందస్తు ఏర్పాట్లు



**ఖానాపూర్ ఆగస్టు 30 (జనం సాక్షి)** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని చివరి రోజు నిర్వహించే నిమజ్జన మహోత్సవానికి మునిసిపల్, విద్యుత్ శాఖల ఆధ్వర్యంలో ముందస్తు ఏర్పాట్లు వేగవంతం చేశారు. రోడ్లపై గుంతలు పూడ్చడంతో పాటు రోడ్డుకు ఇరు వైపులా పరిసరాలలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తూ రోడ్డును చదును చేస్తున్నారు. అలాగే చెట్ల కొమ్మలను తొలగిస్తున్నారు. తహసిల్ కార్యాలయం నుండి గోదావరి తీరం వరకు రోడ్డుపై ఉన్న గుంతలలో మట్టిని పూడుస్తున్నారు. గతంలో ఉన్న విద్యుత్ తీగలు కిందికి వేలాడుతుండడంతో ఇబ్బందులు ఎదురయ్యాయని స్థానికులు, గణేష్ మండపాల నిర్వాహ కులు అధికారులకు విన్నవించారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి శ్రీరామ్ గర్ కాలనీ ప్రధా న దారిలో ఉన్న ఇనుప స్తంభాలను తొలగించి వాటి స్థానంలో నూతన స్తంభాలను వేసి విద్యుత్తు తీగలను వేలాడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు. నిమజ్జన మహోత్సవం నాటికి రోడ్డు పూర్తిగా గుంతలు లేకుండా చూసేందుకు మునిసిపల్ శాఖ సన్నద్ధం అవుతోంది.

# దైవభక్తి మనసుకు శాంతి



**నెరడిగొండ ఆగస్టు30(జనంసాక్షి):**భక్తి మార్గం మనిషి హృదయాన్ని శాంతింపజేసే గొప్ప సాధన. భగవంతునిపై విశ్వాసం, ప్రార్థన భజనలు ధ్యానం వంటి ఆచరణలు మనసులోని ఆందోళనలు భయాలు కలవరాలను తొలగించి ప్రశాంతతను కలిగిస్తాయని కుమారి గ్రామ పిఏస్ సిఎస్ చైర్మన్ మందుల రమేష్ పేర్కొన్నారు.శనివారం రోజున మండలంలోని కుమారి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద ప్రత్యేక పూజా చేశారు.ఈ సందర్భంగా మందుల రమేష్ మాట్లాడుతూ భక్తిలో మునిగితే మనసు స్వార్థం నుండి పరోపకారానికి మళ్లుతుంది.కోపం ఈర్ష్య దురాశలు క్రమంగా తగ్గిపోతాయని, దైవస్మరణ మనిషిని ధైర్యవంతునిగా, సహనశీలిగా మారుస్తుంది. కష్టసమయంలో కూడా భక్తి మనసుకు ఓదార్పు బలాన్ని ఇస్తుందని.భక్తి మార్గంలో నడిచే వారు జీవితాన్ని భారం అనుకోకుండా దైవకృపగా భావిస్తారు. ఈ ఆత్మసమర్పణ భావమే అసలు మానసిక ప్రశాంతతకు మూలం. దైవభక్తి అనేది మనసుకు శాంతి అన్నారు.

# మోడ్రన్ ధోబీ ఘాట్ నిర్మించాలి



**నస్పూర్ (జనంసాక్షి):** నస్పూర్ పట్టణంలోని తోల్లవాగు వద్ద మోడ్రన్ ధోబి గాట్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోళ్ళ వాగు మీద రజక కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని,గత 30.సంవత్సరాలుగా కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్నారని,ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ రజకల జీవితాలు మారడం లేదని,దోబీ ఘాట్స్ లేకపోవడంతో వర్షాకాల సమయంలో వరద తీవ్రత పెరగడంతో ప్రమాదకర పరిస్థితులలో రజకులు వృత్తి చేస్తూ జీవన గడుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి రజకులకు దోబీఘట్ నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారులు కొదురుపాక అంజన్న,భాగ్య,ముత్తునూరి శంకరయ్య, పద్మ,కొండపర్తి బాపు,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

## చదువుతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు



**గూడూరు,ఆగస్టు30(జనంసాక్షి):** చదువుకుంటేనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుం దని ఎస్ఐ.బి.గిరిధర్ రెడ్డి అన్నారు .శనివారం గూడూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పరుశురాములు అధ్యక్ష తన సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ గిరిధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు,సెల్ ఫోన్ లను అధికంగా వాడి సైబర్ క్రైమ్ కి గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలని, విద్యార్థులు చదువుకుంటే భవిష్యత్తు బంగారంల ఉంటుందని,సైబర్ నేరాల వల్ల జరిగే ఆర్థిక స్థితిగతులు, చిన్నాభిన్నం అవుతున్నా యని,సైబర్ క్రైమ్ గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్ చిట్టి బాబు, అలాగే హెల్ప్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గీతా నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర ఉద్యోగులు, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

# వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం



**కాసిపేట ఆగస్టు 30 ( జనం సాక్షి )** కాసిపేట మండల పరిషత్ కార్యాలయంలో,శనివారం వివిధ రాజకీయ పార్టీలతో ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్, ఆధ్వర్యం లో సమావేశం నిర్వహించారు. రెండవ సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలు, 2025 సర్పంచ్ వార్డ్ మెంబర్స్ ఎన్నికల డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ జాబితా డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ ల జాబితా, అభ్యంతరాల పైన, వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి మైదం రమేష్, బిఆర్ఎస్ నుండి బొల్లు రమణారెడ్డి, అగ్గి సత్తయ్య, వాసుదేవ్, బిజెపి పార్టీ నుండి, సూరం, సీనియర్ సహాయకులు ఆకుల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

## ఎస్టీ రిజర్వేషన్ తొలగించి ముస్లింగా పరిగనించాలి



**కాసిపేట, ఆగస్టు 30 : ( జనం సాక్షి )**కాసిపేట మండ లంలోని చిన్న ధర్మారం గ్రా మానికి చెందిన మాజీ సర్పం చ్ భూక్య సునీత అలియాస్( షేక్ సనాకు ) సంబందించి రిజర్వే షన్ విష యంలో, చర్యలు తీసుకో వాలని బీజేపీ మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం కాసిపేట మండల పరిషత్ కార్యాలయంలో, ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్ కు వినతి పత్రం అందించారు. మాజీ సర్పంచ్ భూక్య సునీత ముస్లిం గా మతం మార్చుకుందని, కాని ఎస్టీ కోటా కింద రిజర్వేషన్ పొందుతుందన్నారు. అక్రమంగా ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రం, ఓటు హక్కు కలిగి ఉందని, ఎస్టీ కోటా నుంచి తొలగించి, ముస్లిం గా నమోదు చేయాలని కోరారు.

# సంస్కృతి, సాంప్రదాయాలకు శశి మందిర్ విద్యాలయాలు నిలయాలు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 30 (జనం సాక్షి)** హిందూ సంస్కృతి, సాంప్రదాయాలకు శిశు మందిర్ విద్యాలయాలు మారుపేరని ఆర్యవైశ్య సంఘం నాయకులు చేలువేరు సత్యనారాయణ, లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ లు అన్నారు. శనివారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఆదర్శనగర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయంలో గణిత శాస్త్ర మేళ పై జరిగిన కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. గతంలో శిశు మందిర్ విద్యాలయాల్లో చదివి ఎంతోమంది దేశ విదేశాల్లో ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. అలాగే హిందూ ధర్మం, ఆచార వ్యవహారాలు శిశు మందిర్ విద్యాలయాల్లోని విద్యార్థులకు చక్కగా మాతృ భాషలో బోధించే వారని అన్నారు. మారుతున్న కాలానికి అనుకూలంగా శిశు మందిర్ పాఠశాలలో విద్యాబోధన జరగాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నాయకులు పాలెపు మురళీధర్, ఇస్గాం శివాలయం ఆలయ కమిటీ చైర్మన్ మైలారపు మురళీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరద బాధిత ప్రాంతాలలో పర్యటించిన డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు



**నిర్మల్,రూరల్,ఆగస్టు30(జనం సాక్షి)**నిర్మల్ జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలతో పలు మండలాల్లో పంట పొలాలు నీట మునిగాయి. శనివారం డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు నిర్మల్ నియోజకవర్గంలోని లక్ష్మణచందా మండలం మునిపల్లి, చింతల్ చాంద గ్రామాల్లో పర్యటించారు. రైతులతో మాట్లాడారు. రైతులు ఎంతో కష్టపడి సాగు వేసిన వరి, మొక్కజొన్న, పత్తి, సోయాబీన్ ఇతర పంటలు భారీ వర్షాలతో పూర్తిగా దెబ్బతిన్నాయని, వందల ఎకరాల్లో వరద నీరు చేరి పాడైపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలతో కరెంట్ సమస్యలు, రవాణా అంతరాయం, గ్రామీణ రహదారులు దెబ్బతినడం, గృహాలు కూలిపోవడం, పలు చెరువులు పొంగిపోవడం వంటి సమస్యలు ఏర్పడ్డాయని అన్నారు. శ్రీహరి రావు జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుతో మాట్లాడి స్థానిక పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్, మరియు అధికారులతో మాట్లాడి తక్షణమే పంటల నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల కష్టం వృథా కాకుండా ప్రభుత్వము తక్షణమే నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందిస్తుందని అన్నారు. సంబంధిత అధికార యంత్రాంగం పంటల పరిస్థితి పరిశీలించి, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మునిపెల్లి గ్రామంలో మహిళలతో మాట్లాడారు. ఉప్పొంగి ప్రవేశించిన గోదావరిలో చిక్కుకొని బయటకు వచ్చిన పశువుల కాపరి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఇందులో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమరెడ్డి అబ్దుల్ ఆది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వొద్నాల రాజేశ్వర్,మధుకర్ రెడ్డి, వేణుగోపాల్, సాగర్ రెడ్డి, భుజంగా శ్రీనివాస్ రెడ్డి,ఆత్మ చైర్మన్ రామ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్, నరేష్ రెడ్డి, కాలగిరి గంగారెడ్డి, బూరాజ్,శ్రీనివాస్, మహేందర్, నిమ్మ సాయన్న, లింగారెడ్డి గంగాధర్ గౌడ్, జీషాన్ అలీ, సామ వికాస్ రెడ్డి, అమృత్ తదితరులు ఉన్నారు,

# నస్పూరులో హెచ్ఎంఎస్ ద్వైపాక్షిక మహాసభలు

**శ్రీరాంపూర్(జనంసాక్షి):** నస్పూర్ కాలనీలోని గోదావరి ఫంక్షన్ హాల్ లో హెచ్ఎంఎస్ సింగరేణి విభాగం అధ్యక్షుడు తిప్పారపు సారయ్య అధ్యక్షతన రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ హెచ్ఎంఎస్ జెండాను ఆవిష్కరించి 26వ ద్వైపాక్షిక మహాసభలు ప్రారంభించడం జరిగింది.అనంతరం సెంట్రల్ కమిటీ కార్యవర్గం హెచ్ఎంఎస్ 12 ఏరియాల ఉపాధ్యక్షులు,బ్రాంచ్ కార్యదర్శులుతో సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ పేరును అఖిలభారత మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ గా మార్పు చేయాలని నిర్ణయించారు.కేంద్ర ప్రభుత్వం కుట్రల నుండి యూనియన్ను కాపాడుకోవడం కోసం,సింగరేణి సంస్థ ఒడిస్సాలాంటి రాష్ట్రాలకు విస్తరించడం వల్ల ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.సింగరేణి పరిరక్షణ, నూతన భూగర్భ గనుల సాధన కోసం,కార్మిక హక్కులు,తెలంగాణ జాగృతి నాయకురాలు కలువకుంట్ల కవితను యూనియన్ గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నుకోవాలని నిర్ణయించడం వంటి ప్రధానమైన తీర్మానాలు చేసి నేడు జరగబోయే మహాసభల యందు ప్రవేశపెట్టి ప్రకటన చేయాలని నిర్ణయించ డం జరిగిందని తిప్పారపు సారయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గడిపెల్లి కృష్ణ ప్రసాద్,శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి,బ్రాంచ్ కార్యదర్శి పొనగంటి అశోక్, 12ఏరియాలో ఉపాధ్యక్షులు బ్రాంచ్ కార్యదర్శులు,సెంట్రల్ కార్యవర్గం,ఎస్టిపిపి కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు,జాగృతి నాయకులు పాల్గొనడం జరిగింది.



# పదవి విరమణ పొందుతున్న అధికారులకు సన్మానం



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** సింగరేణిలో బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జీఎం గా గోపాల్ సింగ్,జీఎం సివిల్,పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ గా పనిచేసి పదవి విరమణ పొందుతున్న పి.శ్రీనివాస రావు లను శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి జీఎం ఎం శ్రీనివాస్ తన కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఏరియా జీఎం మాట్లాడుతూ ఈరోజు పదవి విరమణ పొందుతున్న అధికారులు సింగరేణి సంస్థ పురోగతిలో తమ వంతు పాత్ర పోషించారని సంస్థకు వారు చేసిన సేవలు అమోఘమని,సింగరేణి సంస్థ అభివృద్ధిలో వారు చేసిన కృషి కొనియాడదగినదని,వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ పనిచేయాలని అలాగే వారి యొక్క శేష జీవితం ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం సత్యనారాయణ,అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి,ఏరియా ఇంజనీర్ సాంబశి వరావు,ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఏ వెంకటేశ్వర రెడ్డి,చిప్ప వెంకటేశ్వర్లు,డీజీఎంలు అనిల్ కుమార్ ,హరినారాయణ,డివై సిఎంఒ డాక్టర్ పి రమేష్ బాబు,ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, పర్చేజ్ అధికారి చంద్రశేఖర్,సర్వే అధికారి నర్సిం గరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు ప్రకారమే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో వేగం పెంచాలి
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వెంటనే నిర్మాణం ప్రారంభించాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు/వెంకటాపూర్,ఆగస్ట్30(జనంసాక్షి):** ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారమే లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు.శనివారం వెంకటాపూర్ మండలం లోని లక్ష్మీదేవిపేట గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారమే నిర్మించుకుంటేనే 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయంకు అర్హులు అవుతారని తెలిపారు.నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.గ్రామం లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరి అయి నిర్మాణ పనులు ప్రారంభించనీ లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ వెంటనే నిర్మాణం ప్రారంభించాలనీ సూచించారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో ప్రోత్సహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణపు పనులు పూర్తి చేయడంలో జిల్లాను అగ్రగామి గా ఉంచాలని కోరారు.ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు కూడా అందిస్తామని లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు.లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం అడవిరంగపూర్ ఎర్రకుంట చెరువు మత్తడి క్రింద నున్న రోడ్డు కాజువే భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహానికి తెగి పోయి నందునతాత్కాలిక మరమ్మతు లను కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ ఈఈ నారాయణ,డిఈ రవీందర్ రెడ్డి,ఎంపిడిఓ రాజు,పంచాయితి కార్యదర్శులు,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రొడ్డ చిన్న రమేష్ వర్ధంతి



**కాసిపేట ఆగస్టు 30 (జనంసాక్షి):** కాసిపేట మండలంలోని దేవాపూర్ నాయకపుగూడలో, రొడ్డ చిన్న రమేష్ 5వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఆదివాసి నాయకపోడ్ కుల సంప్రదాయాలతో పూజలు నిర్వహించి, జెండా ఆవిష్కరణ చేశారు ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకపోడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొమ్ముల బాపు, కాసిపేట మండల అధ్యక్షులు, బద్ది శ్రీనివాస్, రోడ్డ రాజయ్య, రోడ్డ లచ్చులు, ఆనందచారి, కొలకని లక్ష్మి, కొమ్ముల లక్ష్మి, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఆత్మహత్య..!

- సంతానం లేక మనోవేదన



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 30 (జనంసాక్షి) :** సంతానం లేక చాలాకాలంగా మనోవేదనకు గురైన ప్రభుత్వ ఉపాధ్యా యు రాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో చోటుచేసుకుంది. కౌటాల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యా యురా లుగా పనిచేస్తున్న మిడిదొడ్డి కవిత (41) శుక్రవారం రాత్రి ఫ్యాను ఉరేసి కొని తనువు చాలించింది. కాగజ్ నగర్ పట్టణ ఎస్ఐ సుధాకర్ తెలిపి న వివరాల ప్రకారం పట్టణంలోని బాలాజీ నగర్ కు చెందిన కవిత కు గత ఐదు సంవత్సరాల క్రితం శరన్ తో వివాహం జరిగింది. అలాగే గత కొంతకాలంగా చర్మవ్యాధుల సైతం తగ్గకపోవడంతో ఈ అఘా యిత్యానికి పాల్పడింది. నిన్న రాత్రి భర్త చరణ్ స్థానిక ప్రైవేట్ సంస్థ జియో కంపెనీలో ఉద్యోగం చేయడానికి వెళ్ళాడు. ఇది సమయంలో రాత్రి 10 గంటల ప్రాంతంలో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహ త్యకు పాల్పడింది. భర్త ఆఫీసు నుంచి ఇంటికి వచ్చి చూసేసరికి భార్య కవిత ఉరి వేసుకుంది. వెంటనే కవిత కుటుంబీకులకు సమాచారం అందించారు. దీంతో స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి వైద్యం కోసం తరలించారు. అప్పటికి ఆమె వచ్చింది నట్లు డాక్టర్లు ధృవీకరించారు. దీంతో పోలీసులు కవిత శవాన్ని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరి చారు. ఉపాధ్యాయురాలు కవిత అకాలమరణం పలువురిని కలచివేసింది.

# యాదవ గొల్ల కురుమల సదస్సును విజయవంతం చేయాలి

- మేకల వీరన్న యాదవ్



**పెద్దవంగర ఆగస్టు 30బీ (జనంసాక్షి):** యాదవులు రాజకీయంగా ఎదగాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ మహబూబాబాద్ లో జరిగే యాదవ గొల్ల కురుమల సదస్సును విజయవంతం చేయాలని టిపిసిసి ఓబీసీ విభాగం వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో సాయి గార్డెన్ లో జరిగిన యాదవ,గొల్ల,కురుమల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిపిసిసి ఓబీసీ విభాగం వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా అభివృద్ధి చెందాలని, రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న యాదవ గొల్ల కురుమ సామాజిక వర్గానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతూ సెప్టెంబర్ 5 న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో యశోద గార్డెన్ లో జరిగే యాదవ గొల్ల కురుమల సదస్సును విజయవంతం చేయాలని కరపత్రాలు, గోడ పత్రికలను ఆవిష్కరించి,.యాదవ బాంధవులందరికీ పిలుపునిచ్చారు. మహాభారతంలో పాండవుల వైపు ధర్మం ఉందని భావిస్తూ శ్రీకృష్ణుడు పాండవుల పక్షాన ఉండి గెలిపించిన మార్గాన్ని సమాజం ఆలోచించిందని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆలోచించి బీసీల వాటా బీసీలకే చెందాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు బీసీల పక్షాన నిలబడ్డ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ సదస్సుకు ప్రొఫెసర్ కంచ ఐలయ్య, ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య, మహబూబాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొననున్నారని యాదవ సోదరులందరూ తప్పకుండా అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ప్రెసిడెంట్ సూత్రపు రాజు యాదవ్, ఓబిసి జిల్లా వైస్ ప్రెసిడెంట్ మేకల శివ యాదవ్, నాయకులు చెవిటి సధాకర్ యాదవ్, రాసాల సమ్మయ్య యాదవ్, రెడ్డబోయిన గంగాధర్ యాదవ్, బొమ్మర రాజు యాదవ్, భారీ వెంకటనారాయణ యాదవ్, ప్రవీణ్ యాదవ్, రమేష్ యాదవ్, సుభాష్ యాదవ్, కుమారస్వామి యాదవ్, మల్లేష్ యాదవ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ

- మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ శ్రీనివాస్

**మహా ముత్తారం ఆగస్టు 30 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ , జిల్లా విద్యాశాఖఅధికారి ఇచ్చిన ఆదేశాల మేరకు మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మిక తనిఖీ మండల తాసిల్దార్ శ్రీనివాస్ చేశారు. శనివారం మహా ముత్తారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఆకస్మికంగా మధ్యాహ్నం భోజనం పై తనిఖీ చేసి ఋషి చూసి విద్యార్థులను భోజనం పట్ల పలు విషయాలను అడిగి తెలు సుకున్నారు. మధ్యాహ్న భోజనంలో ఇలాంటి అవకతవకాలు లేకుండా మెనూ ప్రకారం పిల్లలకు వేడివేడి భోజనాన్ని అందించాలని సూచించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు చదువుతోపాటు క్రమశిక్షణ ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అన్ని వృత్తుల్లో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది

- మండల విద్యాధికారి కొమురయ్య
- ఉపాధ్యాయురాలు రుద్రమదేవికి ఘన సన్మానం





**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 30 (జనంసాక్షి) :** అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్ప దని మండల విద్యాధికారి కొమురయ్య అన్నారు. మండల ంలోని తాటికొండ ఉన్నత పాఠశాలలో శనివా రం సంఘీక శాస్త్ర ఉపాధ్యాయు రాలు రుద్రమదేవి ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావే శంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వెంకటేశ్వర్లు అధ్యక్షతవహించగా ముఖ్యఅతి థిగాహాజరైన ఎంఈఓ కొమురయ్య మాట్లాడుతూ రుద్రమదేవి తమ 39 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో వేలాది విద్యార్థు లకు విద్యాబోధన చేసి వారి అభ్యున్నతికి కృషి చేశార ని,వారి కృషి ఫలితంగా ఎందరో విద్యార్థులు ఉన్నత చదువులు చదివి వివిధ హోదాలలో స్థిరపడ్డారని,వారి సేవ భావం, ప్రతిభ, విద్యాబోధన లో వైవిధ్యంతో సహ చర ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలిచారని కొనియా డారు.ఈసందర్భంగా ఎస్డీఎల్సీ మాజీ డైరెక్టర్ ఎర్రగట్టు స్వామి, వాగ్దేవి విద్యా సంస్థల అధినేత చందుపట్ల దేవేందర్ రెడ్డి పాల్గొని రుద్రమదేవి సేవలను ప్రశంసిం చారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. అనంతరం ఎంఈఓ కొముర య్య, మాజీ వైస్ ఎంపీపీ చల్ల సుధీ ర్ రెడ్డి, పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మంజుల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, వివిధపాఠశాలల ఉపాధ్యా యు లు అందరూ కలిసి ఉద్యోగవిరమణ పొందిన సాంఘిక శాస్త్రఉపాధ్యా యురాలు రుద్రమదేవి సుదర్శన్ దంప తులను శాలువాలతో,పూలమాలలతో ఘనంగాసన్మా నించారు. కార్యక్రమ సమన్వయకర్తగా లింగమూర్తి వ్యవహరిం చారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బేతి మంజుల, స్టేషన్ ఘనపూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడు గిరెడ్డి ప్రమోద్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రఘు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పూర్వ ప్రధానోపాధ్యాయుడు కౌడ రాజేందర్,ఉపాధ్యా యులు రుద్ర, రంజిత్ కుమార్, రవీందర్, శ్రీనివాస్, శ్రీనివాస్, మురళి, సలావు ద్దీన్, అనసూయ, కృపమ్మ, సోమేశ్వరి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో మెడికల్ ఆఫీసర్ నిహారిక పూజలు



**గణపురం, ఆగష్టు 30(జనంసాక్షి):** కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళ లో మండలంలోని సీతారాంపూర్ పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుద్దాల నిహారిక శనివారం స్వా మివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చ కులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్య ంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# మహిళలు ఆర్థిక సాధికారిత సాధించాలి

- పి.ఎన్.బి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేంద్రన్
- రూ.4 కోట్ల రుణాల మంజూరి పత్రాల అందచేత




**పాలకుర్తి, ఆగస్టు 30(జనంసాక్షి):** మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి. సురేంద్రన్ అన్నారు. శనివారం సోమేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించిన పంజాబ్ నేషనల్ బ్యాంకు అధ్వర్యంలో 33 మహిళా సంఘాలకు రూ.4 కోట్లు రుణాల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమానికి ము ఖ్యఅతిథిగా సురేంద్రన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నారు. పరిధిలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ పరిధిలోని 33 మహిళా సంఘాల సభ్యులకు రూ.4 కోట్ల రుణాల మంజూరి పత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. రుణాలు పొందిన మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా వినియోగించుకోవాలని కోరారు. చిరు వ్యాపారాలను కొనసాగించవచ్చని తద్వారా కుటుంబం అభివృద్ధిలో మహిళలు కీలకపాత్ర పోషించాలన్నారు. అనంతరం మహిళా సంఘాలకు మంజూరి పత్రాలను అందచేశారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సురక్ష బీమా యోజన, జీవన భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, జనధన్ ఖాతాల ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అదే విధంగా ఈకేవైసీ అప్డేట్ ప్రాముఖ్యతను తెలుసుకోవాలని సూచించారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు సేవలను గామీణ ప్రాంతాలకు చేరేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ సునిల్ కుమార్ చుగ్, సర్కిల్ హెడ్ సుజిత్కుమార్. ఆర్బిఐ జనరల్ మేనేజర్ ఎం.జ్ సుప్రభాత్, బ్రాంచీ మేనేజర్ అడెపు రమేష్, డీఆర్డీవో పీడీ వసంత, అదనపు పీడీ నూరొద్దిన్, పీఎం శ్రీనివాస్, ఏపీఎం చంద్రశేఖర్, వెంకన్న 300 మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 30 (జనంసాక్షి) :** మండలంలోని తాటికొండ గ్రామంలో మారపాక రాజయ్య తల్లి అయిన మారపాక వెంకటమ్మ ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న స్టేషన్ ఘన్పూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి శనివారం వారి ఇంటికి వెళ్లి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు, తాటికొండ సంపత్, శ్రీధర్, యాకయ్య,అనంతపురం ఈశ్వర్,మారపాక శ్రీనివాస్(నంది), మారపాక సంపత్ , రామ్మూర్తి, పెద్దలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా దూమాల కిషోర్



**పరకాల, ఆగస్టు 30 (జనంసాక్షి):** పరకాల మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా మండలంలోని మల్లక్కపేట గ్రామా నికి చెందిన ధూమాల కిషోర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ నియామ కానికి సహకరించిన జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు బొచ్చు రామచందర్ ,ఇంచార్జి సుంకరి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి అంకితభావంతో నిజాయితీగా పనిచేస్తానని తెలిపారు.

## లోక్ అదాలత్ విజయవంతం చేయాలి

- లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జ్ సాయికిరణ్



**లక్షెట్టిపేట, ఆగస్టు 30 (జనంసాక్షి):**వచ్చే నెల 13న నిర్వహించే లోక్ అదాలత్ను విజవంతం చేయాలని లక్షెట్టిపేట జూ నియర్ సివిల్ జడ్జ్ సాయికిరణ్ కసమల అన్నారు. శనివారం పట్టణ న్యాయస్థానంలో లోక్ అదాలత్పై అధికారులు న్యాయ వాదులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్జ్ మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థ కక్షిదారులకు కల్పించిన అవకాశంపై అవగాహన కల్పించి రాజీ కాదగిన కేసులన్నింటిని పరిష్కారం అయ్యే విధంగా ముందుగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. లోక్ అదాలత్పై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్తన్న, హాజీపూర్, దండేపల్లి జన్నారం, లక్షెట్టిపేట ఎస్సైలు స్వరూప్ రాజ్, తహసీయోద్దీన్, స్వరూప్, రామయ్యతో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు.

## మహాసభల పోస్టర్లు విడుదల

**లక్షెట్టిపేట, ఆగస్టు, 30 (జనంసాక్షి):** లక్షెట్టిపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం ఎస్ఎఫ్ఐ ప్రథమ మహాసభల పోస్టర్లను ఆసంఘం నాయకులు విడుదల చేసారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు చెవుల మల్లేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 2,3 తారీకుల్లో యస్ఎఫ్ఐ ప్రథమ మహాసభలను లక్షెట్టిపేట పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని విద్యారంగ సమస్యలకై సంఘం ఎల్లవేళలా పోరాటం చేస్తుందన్నారు. ఈప్రథమ మహాసభల్లో సంఘ నాయకులతో పాటు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పట్టా పేరుతో భూములు లాక్కుంటే తరిమి కొడదాం

- లంబాడి హక్కుల పోరాట సమితి
- రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్



**మహా ముత్తారం ఆగస్టు 30 (జనంసాక్షి):** నిమ్మగూడెం గ్రామానికి సంబంధం లేని ముక్తేదారు జగన్నాధ రావు నిజామాబాద్ జిల్లా అటవీ శాఖ అధికారి వారి బంధువుల పేర్ల పై గిరిజనులను తెలియకుండా 1956 సంవత్సరంలో 600 ఎకరాల భూమిని పట్టా చేసుకున్న పట్టాలను రద్దు చేయాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాల ద్వారానే భూమిని సాధించుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని నిమ్మగూడెం గ్రామంలో ప్రజా దర్బార్ నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ భూమిలో నిమ్మగూడెం గ్రామానికి చెందిన గిరిజన, హరిజన, బలహీన వర్గాలకు చెందిన రైతులు భూమిని సాగు చేసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని వారి పట్టాలను రద్దుచేసి ముఖ సర్వే చేసి ఇక్కడ ప్రజలకు పట్టాలు అందించాలని అన్నారు లేకుంటే పట్టా పేరుతో భూములు లాక్కుంటే తరిమి కొట్టడం జరుగుతుందని ఆవేదన వ్యక్త పరిచారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు కిరణ్ మాట్లాడుతూ ప్రజల ఆర్థిక పరిస్థితులను చూసి కొంతమంది మాజీ నక్సలేట్లు రంగ ప్రవేశం చేసి తెల్ల కాగితాలపై సంతకాలు చేయించుకొని డబ్బులు పంచుతున్నారని మీ పద్ధతులను మార్చుకోకుంటే ప్రజాక్షేత్రంలో గెలుచుకుంటామని కిరణ్ పేర్కొన్నారు. కొంతమంది నిమ్మగూడెం గ్రామానికి చెందిన మధ్యవర్తులను డబ్బు ఆశ చూపి ప్రజలను మోసం చేస్తున్నారని వారు ఆలోచన చేయాలని నీతో పలికారు. ఆదివాసి హక్కుల సంఘీభావ వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అయిత బాపు మాట్లాడుతూ కొమరం భీమ్ అంబేద్కర్ వారసులమని నిమ్మగూడెం వాసులు గత భూ పోరాటంలో భూ కబ్జా చేసిన ఆంధ్ర వారిని తరిమి కొట్టిన చరిత్ర ఈ గ్రామానికి ఉందని గత చరిత్రను మర్చిపోకుండా భూమిని మన నుండి లాక్కుని ప్రయత్నం చేస్తున్న వారిని తరిమికొట్టే పరిస్థితి నెలకొందని ఆయన వివరించారు గతంలోనే 28 మంది ఆదివాసులపై పోలీసులు కేసులు పెట్టారని నేడు కూడా నలుగురు పై కేసు పెట్టి బెదిరిస్తున్నారని కేసు పెట్టిన ఆజంనగర్ గ్రామానికి చెందిన వారు కేసును వెనక్కి తీసుకోవాలని కోరారు. ఇక్కడ ప్రజల నుండి భూమి లాక్కునే ప్రయత్నం చేస్తున్న కుట్ర దారులైన ముత్తారం మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులను సస్పెండ్ చేయాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు. మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని 1956 లో అక్రమ పట్టాలను చేసుకున్న వారి పేర్లపై పట్టాలను రద్దు చేయించి, ముఖ సర్వే చేయించి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రామగిరి రాజు. తెలంగాణ రైతు పోరాట వేదిక అధ్యక్షులు రమేష్ తో పాటు గ్రామానికి చెందిన ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ




**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 30 (జనంసాక్షి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని చింతగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం బ్యాగులు ఉచితంగా పంపిణీ చేపట్టాయి. సిర్పూర్ పేపర్ మిల్లు జనరల్ మేనేజర్ ఎమ్మెస్ గిరి , మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్లు విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. గత స్వాతంత్ర దినోత్సవ వేడుకల భాగంగా విద్యార్థులు నిర్వహించిన పోటీ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా దుర్గం పాల్గొన్నారు.

## ఘనమైన పూజలు అందుకుంటున్న గణ నాథుడు

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 30 (జనంసాక్షి):** గణపతి నవరాత్రుల్లో బాగంగా భక్తుల నుండి ఘనమైన పూజలు అందుకుంటున్నాడు గణ నాథుడు. నాల్గవ రోజుల్లో బాగంగా భగత్ సింగ్ నగర్ ఫ్రెండ్స్ గణేష్ మండలి వద్ద నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారికి నైవేద్యం సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . నేడు మండపం వద్ద కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించబ డునని మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.

## వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

- ఉచిత వైద్య శిబిరం



**లక్షెట్టిపేట ఆగస్టు 30 (జనంసాక్షి):** లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని మస్తాన్ గూడలో వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈశిభిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మం దులను అందజేసారు. అనంతరం వైద్యురాలు శ్రీజ మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిలువలు ఇంటి పరిసరాల్లో ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని పీహెచ్సీ వైద్య అధికారి సతీష్ ఆదేశాల మేరకు వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎఎన్ఎం విజయ, సూపర్వైజర్ శోభారాణి, ఆశా కార్యకర్తలు శోభ, వసంత, లలిత తదితరులు ఉన్నారు.

# రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

**– ముల్కనూర్ ఎస్సై రాజు**

**భీమదేవరపల్లి ఆగస్టు 30 (జనంసాక్షి) :** సమాజంలో శాంతి భద్రతలు కాపాడటానికి ప్రతి ఒక్కరూ చట్టపరమైన విధానాలను అనుసరించాలి. ముఖ్యంగా రౌడీ షీటర్లుగా పోలీసు రికార్డుల్లో ఉన్నవారు ఇకపై సత్ప్రవర్తనతో మెలగాలని ముల్కనూర్ ఎస్సై రాజు సూచించారు. భీమదేవరపల్లి మండల పరిధిలో రౌడీ షీటర్లుగా, అనుమానితులుగా ఉన్నవారిని శనివారం ముల్కనూర్ పోలీస్‌స్టేషన్‌లో సమావేశపరిచారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ ఒక క్షణికావేశంలో, ఆవేశపూరితంగా జరిగిన గొడవలు జీవితాంతం మచ్చలా మారిపోతాయి. చిన్న చిన్న కారణాలకే గొడవలు పెట్టుకుని కేసుల పాలవడం వల్ల భవిష్యత్తు చీకటిలో మునిగిపోతుంది. కాబట్టి ఇకపై మీరు జాగ్రత్తగా ఉండాలి, సమాజంలో మంచి పేరును సంపాదించుకోవాలి" అని హితవు పలికారు. అలాగే ఎస్సై రాజు మరింతగా హెచ్చరిస్తూ




పల్లెల్లో లేదా పట్టణాల్లో జరిగే పంచాయతీలు, గుంపుల గొడవల్లో మీరు పాల్గొనకండి. పదే పదే కేసులు మోసుకుంటూ రౌడీ షీటర్ల జాబితాలో ఉండటం మీకే కాకుండా మీ కుటుంబాలకు కూడా ఇబ్బందులు తెస్తుంది. పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తారు. మీరు నిజమైన మార్పు చూపించి సమాజంలో గౌరవంగా నిలబడాలి. అభివృద్ధి దిశగా అడుగులు వేయాలి" అన్నారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తూ, సమాజంలో కలిసిమెలిసి సజ్జన జీవనం గడపాలని, చిన్నపాటి గొడవలు కూడా దూరంగా ఉంచుకోవాలని సూచించారు.

# కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం యూరియా కొరత

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్**

**పర్వతగిరి ఆగస్టు 30 (జనంసాక్షి):** మండల కేంద్రంలో మీడియా సమావేశంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం యూరియా కొరత సృష్టిస్తున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రతిపక్ష నాయకులు గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రానికి యూరియా సరఫరా చేసింది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి నేటి యూరియా కొరత వరకు తెలంగాణ ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పైన కక్ష సాధింపు చర్యలు చేస్తున్నది అయినా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామాలలో రైతులకు సరిపడా యూరియా అందిస్తాఉన్నది. మనకు రావలసిన యూరియా కోసం ప్రజా ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నది అని శ్రీనివాస్ నాయక్ అన్నారు చింత నెక్కొండ రెవెన్యూ పరిధిలోని వుట్టి తండా కు చెందిన రైతు ఈనెల 27వ తేదీన యూరియా బస్తాలు తీసుకున్నట్టు రసీదులు ఉన్నాయి. ఆ రైతు 10 ఎకరాల భూస్వామి. ఆయనకు ఉన్నటువంటి 10 ఎకరాలలో పత్తి పంట సాగు చేస్తాఉన్నాడు. అదికూడా అధిక వర్ష ప్రభావానికి గురైన 15 గుంటలు పత్తి వేరే పంట వేయాలని ఆలోచనతో తీసివేయాలి అని తొలగించినాడు అని శ్రీనివాస్ నాయక్ తెలిపారు దీనిని స్థానికంగా ఉన్న టిఆర్ఎస్ గ్రామస్థాయి నాయకులు ఆ రైతుకు తో కలిసి ఆ రైతు యూరియా కొరత అనే వీడియోలు తీసినాడు. ఆ రైతు కూడా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం రోజున స్పష్టం చేశారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసినటువంటి రైతు రుణమాఫీ లో ఆ రైతుకు రుణమాఫీ జరిగింది. చింత నెక్కొండ రెవెన్యూ గ్రామం పరిధిలో ఆరు కోట్ల రూపాయల పైచిలుకు రుణమాఫీ జరిగిన విషయాన్ని రైతులు గమనించాలి అని శ్రీనివాస్ నాయక్ అన్నరు. యూరియా కొరత ఉన్న మాట వాస్తవం కానీ ఆ కొరతను అధిగమించడానికి మా శాసనసభ్యుడు కేఆర్ నాగ రాజు వ్యవసాయ శాఖ అధికారులతో ప్రభుత్వ అధికారులతో రెవెన్యూ మరి యు ఇతర అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహి స్తూనారు అని శ్రీనివాస్ నాయక్ అన్నరు టిఆర్ఎస్ బిజెపి నాయకులు చీకటి ఒప్పందం కుదుర్చుకొని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేయాలని ఏకైక ఎజెండాతో ముందుకు వెళ్తా ఉన్నారు తెలంగాణ ప్రజలు పర్వతగిరి మండలం రైతులు



అందరూ ఈ విషయాన్ని గమనిస్తూ ఉన్నారు అని శ్రీనివాస్ నాయక్ అన్నారు మా నాయకుడు కేఆర్ నాగరాజు రైతులకు ఏ సమస్య ఉన్న ప్రజల పక్షాన పోరాడడానికి ఆయన సిద్ధంగా ఉన్నారు పోరా డుతూనే ఉన్నారు అని శ్రీనివాస్ నాయక్ అన్నారు యూరియా విష యంలో గాని, రైతు రుణమాఫీ విషయంలో గాని రైతు పంట బోనస్ విషయంలో గాని వడ్ల కొనుగోలు విషయంలో గాని వెనక్కి తగ్గకుండా అధికారులతో సమీ క్ష సమావేశాలు నిర్వహిస్తూ ఏ సమస్య వచ్చినా సమస్యను పరిష్కారం చేస్తూ ముందుకు వెళ్తా ఉన్నారు అని శ్రీనివాస్ నాయక్ అన్నారు మండల ంలోని టిఆర్ఎస్ నాయకులు చిల్లర మల్లార వేషాలు వేసుకుంటూ రైతులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని ప్రజా ప్రభుత్వంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముం దుకు వెళ్తున్నారని, ఈ విషయాన్ని మండలంలోని రైతులు ప్రజలు అందరూ గమనించి టిఆర్ఎస్ నాయకుల బరతం కోరుకుంటున్నాను అని మండల ప్రజలకు కాంగ్రెస్ నాయకులకు శ్రీనివాస్ నాయక్ పిలుపునిచ్చారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**పరకాల, ఆగస్టు 30 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో శనివారం రోజున పట్టణంలోని పాత ఏటీఎం సెంటర్ వద్ద కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బీహార్ యాత్రలో సభా వేదికపై నుంచి ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తిని దూషించడం పట్ల బీజేపీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ కి ప్రపంచవ్యాప్తంగా వస్తున్న ఆదరణను జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ దిగజారుడు మాటలుమాట్లాడుతుందన్నారు. బీహార్ ఎన్నికలలో ఓడిపోతున్నామని భయంతో మోడీ తల్లిపై దూషణ నేపథ్యంలో రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ రాజకీయాలు అట్టడుగు



స్థాయికి పడిపోయాయని అన్నారు. ఒక పేద తల్లి కుమారుడు 11 ఏళ్లుగా ప్రధాని పీఠంపై ఉండడాన్ని కాంగ్రెస్ జీర్ణం చేసుకోలేక పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, రూరల్ అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్, నాయకులు కుక్కల విజయ్ కుమార్, మారేడుగొండ భాస్కరాచారి, పల్లెబోయిన రామన్న, పావు శెట్టి శ్రీనివాస్, నాగేల్లి రంజిత్, దార్న సునీల్, ఆకుల రాంబాబు, గోనెల నరసింహ, నాగరాజు,కక్కు రాజు, సారంగ నరేష్, సాదా మధుకర్, గాజుల రంజిత్, దామ సతీష్, జన గాని రాజు, రాజేందర్ పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజేపీ శ్రేణులు



**పాలకుర్తి, ఆగస్టు 30 (జనంసాక్షి):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తల్లి పై ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ, శనివారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బిజెపి మండల అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పతనాన్ని తట్టుకోలేక రోజు రోజుకు బిజెపి చెందుతున్న అభివృద్ధి నీజీర్ణించుకోలేక రాహుల్ గాంధీ నరేంద్ర మోడీ తల్లిపై , నరేంద్ర మోడీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని పద్ధతి మార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుంపల సంపత్,జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, నియోజకవర్గ సోషల్ మీడియా నాయకులు రాంరావు, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు,పట్టణ అధ్యక్షుడు పబ్బా సంతోష్, శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియాలో ముల్కనూర్ మోర సిరి

### చందనకు రెండు గోల్డ్ మెడల్స్



**భీమదేవరపల్లిఆగస్టు 30 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన మోర సిరి చందన ప్రతిభతో మరోసారి ఊరిని గర్వపడేలా చేసింది. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీలో బి.టెక్ (ఈఈఈ) చదివిన చందన విశిష్ట ప్రతిభ కనబరిచి ఒకేసారి రెండు గోల్డ్ మెడల్స్ సాధించింది. ఉస్మానియా యూనివర్సిటీ గ్రాడ్యుయేషన్ డే 2025 కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ కుమార్ ములుగురం చేతుల మీదుగా ఈ గోల్డ్ మెడల్స్‌ను స్వీకరించింది. ఇందులో యూనివర్సిటీ టాపర్‌గా ఒక గోల్డ్ మెడల్, ట్రిపుల్ ఈ విభాగంలో ఫస్ట్‌గా మరొక గోల్డ్ మెడల్ అందుకోవడం విశేషం. చందన కృషి, పట్టుదల వల్ల సాధించిన ఈ ఘనత ఆమె కుటుంబానికి మాత్రమే కాకుండా, ముల్కనూర్ గ్రామానికే గౌరవాన్ని తెచ్చింది. ఆమె తల్లిదండ్రులు ముత్యం స్టూడియో కుమార్–లతలు తమ కుమార్తె విజయం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్తులు, బంధుమిత్రులు చందన విజయాన్ని పురస్కరించుకుని అభినందనలు తెలియజేస్తున్నారు. చిన్న ఊరి నుంచి పెద్ద స్థాయిలో ప్రతిభను చూపించి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన చందన రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## పులి దాడిలో మృతి చెందిన లేగ దూడకు పరిహారం అందజేత

**మల్హర్, ఆగస్టు 30(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం ఎడ్లపల్లి గ్రామానికి చెందిన గుర్రం రాజయ్య లేగ దూడ జూన్ 20న బొగ్గుల వాగు సమీప ప్రాంతంలో పులి దాడిలో చనిపోగా అటవీశాఖ



అధికారులు గుర్తించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను కొయ్యూరు అటవీ అధికా రులు పంపగా భూపాలపల్లి ఎఫ్‌డిఓ అప్పలకొండ ఆధ్వర్యంలో మంజూరైన పరిహారం చెక్కును కొయ్యూరు రేంజ్ అధికారిజి రాజేశ్వరరావు, సెక్షన్ అధికారి ఎంఎ ఇంతియాజ్,బీట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు శనివారం రోజున 30 వేల రూపాయల చెక్కును అందించారు.

## పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అభ్యర్థులు నియామకం



పర్వతగిరి ఆగస్టు 30 (జనంసాక్షి): పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వంగ సాయికృష్ణ యాదవ్, కో- కో ఆర్డినేటర్లుగా బండి సతీష్ గౌడ్ ని యామకం ఈ సందర్భంగా సోషల్ మీడి యా కోఆర్డినేటర్ వంగ సాయి కృష్ణ, కో- కోఆర్డినేటర్ బండి సతీష్ గౌడ్. మాట్లాడుతూ ఈ నియామకానికి సహకరించిన వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు కి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేఆ ర్ దిలీప్ రాజు కి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు కి మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ కి మరియు మండల ముఖ్య నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



చిట్యాల ఆగస్టు 30 (జనంసాక్షి): అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూపర్వైజర్ జయప్రద అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని కాల్వ పల్లి, గిద్దె ముత్తారంలో ఈసీసీఈ డే అంగన్వాడీ టీచర్ తిరుమల ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజ ర్ జయప్రద హాజరయ్యారు. అనంతరం ఆమె ఈ సందర్భంగా మాట్లాడు తూ ఈసీసీ డే అంటే పూర్వ ప్రాథమిక విద్య రోజు. ప్రతినెల అంగన్వాడి కేంద్రాల్లో ఆఖరి శనివారం జరుపుకునే రోజు అని తెలిపారు. మూడు సం వత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల కు పంపించినట్లయితే ఆటపాటలతో మంచి క్రమశిక్షణతో నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దగలమని పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సృజన, ఉపాధ్యాయులు మహిళలు పాల్గొన్నారు.

## 11కేవీ బుద్ధారం ఫీడర్‌లో కొత్త బ్రేకర్ ఏర్పాటు



గణపురం, ఆగస్టు 30 (జనంసాక్షి): 11 కెవి బుద్ధారం ఫీ డర్ కు నూత నంగా బ్రేకర్ ఏర్పాటు చేసినట్లువిద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ మల్హార్ నాయక్ శనివారం తెలిపారు. ఈ బ్రేకర్ అమర్చడం వల్ల నగరం పల్లి, బుద్ధారం వినియోగదారులకు విద్యుత్ అంతరాయం లేకుండా నిరం తరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించడం జరుగుతుందని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ మల్హార్ నాయక్ తెలిపారు.ఆయన చేతుల మీదుగా కొత్త బ్రేకర్ ను ఛార్జ్ చేశారు. వారి వెంట డిఇ పాపి రెడ్డి, ఏడి ఈ ప్రొటెక్షన్ ప్రశాంత్ రెడ్డి, ఏఈ వెంకటరమణ,సబ్ ఇంజనీర్ రజి నీకాంత్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో పంట నష్టం

పెంచికల్ పేట్ ఆగస్టు, 30,(జనంసాక్షి): గత వారం క్రితం భారీ వర్షాలు కురవడంతో పెద్దవాగు పరిహాక ప్రాంతంలోని పత్తి పంట, నీటమునిగి, నష్టం జరగడంతో, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, మండలంలో ని, ఎల్లూపల్లి శివారులో, శనివారం రోజున, రైతు చెలల్లో నేరుగా వెళ్లి సర్వేలు చేయడం జరిగిందని , ఏ. ఈ. ఓ. శ్రీవిద్య.అన్నారు. నష్టం జరిగిన పంటను అంచవేస్తూ సర్వే చేయడం జరిగిందని , నష్టపోయిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన హెల్త్ ఆఫీసర్ కూరపాటి పూర్ణ సంపత్ రావు

– సన్మానించిన వైద్య సిబ్బంది



ములుగు ప్రతినిధి,ఆగస్టు 30(జనంసాక్షి): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా పనిచేసిన కూరపాటి పూర్ణ సంపత్ రావు పదవీ విరమణ సన్మాన సభకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు విశిష్ట అతిథిగా విచ్చేసి సభను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ సహజం అయినప్పటికీ ఉద్యోగి వృత్తిలో సామాన్య ప్రజలకు అంకిత భావంతో పని చేయడంతో పాటు ఉన్నతాధికారుల మన్నన లను పొందిన ఉద్యోగే ఆదర్శవంతులుగా నిలుస్తారని, ఆ కోవకు చెందిన వ్యక్తే పూర్ణ సంపత్ రావు అని కొనియాడారు. హెల్త్ అసిస్టెంట్ నుండి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్గా అనేక ఉన్నత పదవులను అలంకరి ంచి కరొన వ్యాధి నియంత్రణలో కీటక జనిత వ్యాధుల నియంత్రణ నియంత్రణలో విశేష కృషిని అందించాడని, ఉద్యోగులతో స్నేహభావంతో మెలి గాడని, వ్యాధుల నియంత్రణలో పటిష్టమైన ప్రణాళి కలు, రిపోర్ట్స్ రికార్డ్స్ ను తయారు చేయడం లోనూ దిట్ట అని, తెలిపారు. సమయపాలన, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పర్యవేక్షణ లో అందరికంటే ముందుండేవాడని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ తెలిపారు. అనంత రం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సిబ్బంది శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ రణధీర్, డెమో సంపత్, ఆఫీసు సూపరింటెంట్ విజయభాస్కర్, ఏఎంఓ దుర్గారావు, డిపి ఏమో సాంబయ్య, సంజీవరావు, డిపిహెచ్ఎం శకుంతల, సీనియర్ అసిస్టెంట్ గణేష్, జూనియర్ అసిస్టెన్స్ పూజిత, అఖిల్, డిఇఓస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్స్, ఎన్ హెచ్ ఎం ప్రోగ్రామ్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# అన్నారం బ్యారేజ్ బ్యాక్ వాటర్‌తో ప్రతి సంవత్సరం పంట నష్టం

• ఉద్ధృతంగా ప్రవహిస్తున్న చంద్రుపల్లి వాగు



మహదేవపూర్: ఆగస్టు 30 (జనంసాక్షి): అన్నారం ( సరస్వతి) బ్యారేజ్ బ్యాక్ వాటర్ తో ప్రతి సంవత్సరం పంట నష్టం జరుగుతుందని ఆయా గ్రామాల రై తులు ఆందోళన చెందుతున్నారు. అన్నారం( సరస్వతి) బారేజ్ లో గోదావరిలో నీటి ప్రవాహం ఉధృతం గా ప్రవహించడంతో పంట చేన్లలోకి బ్యారేజీ బ్యాక్ వాటర్ చేరడంతో పంట చేన్లు కనిపించకుండా నీటిలో మునిగిపోయినవి. అన్నారం బ్యారేజీ బ్యాక్ వాటర్ పంట చేన్లలోకి రావడంతో పంట చైన్లు మునిగి పోయినవని రైతులు భయాందోళన చెందుతున్నారు. ప్రభుత్వ అధికారులు పర్యవేక్షణ చేయడం లేదని అధికారుల పర్యవేక్షణ కోసం. రైతులు ఎదురుచూ స్తున్నారు. అదేవిధంగా గోదావరి నీటి ప్రవాహం అన్నారం చంద్రుపల్లి వాగు ఉప్పొంగి చుట్టూ గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం జరిగింది. ఎగు వన కురుస్తున్న భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టు ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్లుఎత్తడంతో అన్నారం బ్యారేజ్ లోకి నీటి ప్రవాహం ఎక్కువ చేరడంతో గోదావరి నీరు పోటీ ఎత్తడంతో ఈ వాగు నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తుందని ఈ వంతెన లో లెవెల్ గా ఉన్నందున ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఈ వాగు వలన ప్రజ ల రాకపోవడంతో పాటు అత్యవసర పనులకు వెళ్లడానికి ఇబ్బందులు ఏర్పడ డం జరుగుతుందని ప్రతి సంవత్సరము వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహి స్తుందని గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామాల ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము స్పందించి గ్రామాల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఈ వాగు కు ఎత్తైన వంతెన నిర్మించాలని గ్రామ ప్రజలు కోరినారు.

# సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ

– జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ములుగు ప్రతినిధి,ఆగస్టు 30(జనంసాక్షి): సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రామ పంచా యతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్ డేట్ చేయడం జరుగుతుందని అన్నారు. ములుగు జిల్లాలోని గ్రామ పంచాయతీల పరిధిలోని వార్డులలో ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28న విడుదల చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30 న తెలియజేశాం అని అన్నారు. ఆగస్టు 31 లోపు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు. ప్రతి మండలం పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ఎంపీడీఓ ఆగస్టు 28న తయారు చేశారని, వీటిపై అభ్యంతరాలను ఆగస్టు 30న ఎంపిడిఓ కార్యాలయంలో అందించారు.సెప్టెంబర్ 2న తుది పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్ కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆన్లైన్ ప్రోగ్రాంల నుండి ఏఎన్ఎం లను మినహాయించాలి

- అధిక పని భారంతో తీవ్ర వత్తిడికి గురవుతున్నాం : ఏఎన్ఎం లు
- స్క్రీనింగ్, ఎన్సిడి వంటి ఆన్లైన్ ప్రోగ్రాల నుండి ఏఎన్ఎంలను మినహాయించాలి

**మంగపేట ఆగస్ట్ 30(జనంసాక్షి):** ఎన్సిడి, స్క్రీనింగ్ వంటి ఆన్లైన్ కార్యక్రమాలతో అధిక పని భారంతో తీవ్ర వత్తిడీలకు, మానసిక సమస్యలకు గురి అవుతున్నామని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఉన్న ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏఎన్ఎం లు వైద్యాధికారులకు వినతి పత్రాలను అందజేశారు. శనివారం బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనీ హెచ్ఈఓ కు ఏఎన్ఎంలు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ (ఎన్సిడి) ప్రోగ్రాం లో ఏఎన్ఎం లతో స్క్రీనింగ్ టెస్ట్ చేసి వాటితో పాటు ఆప్లైన్లో రిపోర్టు తయారుచేయరని గతంలో వెల్లడించారు. అదేవిధంగా రిపోర్టర్ ను తయారు చేసేవాళ్లం. కానీ ఇప్పుడు ఆఫ్ లైన్ తో పాటు ఆన్లైన్ కూడా చేయాలని ఒత్తిడి చేయడం సరైంది కాదని అసలు ఆన్లైన్ ప్రక్రియ ఏఎన్ఎం లకు ఎటువంటి సంబంధం లేదని వారు వెల్లడించారు. ఇప్పటికే చాలా ఆన్లైన్ యాప్స్ ఉండడం కారణంగా తీవ్ర పని ఒత్తిడికి గురై అనేక మానసిక



రుగ్మతలకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి ఎన్సీడీ, స్క్రీనింగ్ వంటి ప్రోగ్రామ్ ల నుండి ఏఎన్ఎం లను మినహాయించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎం లు సోమలక్ష్మి,సీతారావమ్మ, చంద్రకళ, రమ లు పాల్గొన్నారు.

## జెడ్పీ హైస్కూల్ బాలికల పాఠశాలలో జాతీయ క్రీడా తెలుగు భాషా దినోత్సవం




**మహదేవపూర్ ఆగస్టు 30 (జనంసాక్షి):** జెడ్పి హెచ్ ఎస్ బాలికల పాఠశాలలో శనివారం రోజున తెలుగు భాషా దినోత్సవం మేజర్ ధ్యాంచద్ జన్మదిన పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవాని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పిడి గురిసింగ పూర్ణిమ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు పి ఎ సియస్ చైర్మన్ చల్లతిరుపతిరెడ్డి. సీఐ వెంకటేశ్వర్లు. ఎస్సై పవన్ కుమార్. ఎంఈఓ ప్రకాష్ బాబు. ముఖ్యఅతిథిగా హాజరై ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో కలిసి రన్ ప్రారంభించారు. అనంతరం జ్యోతి వెలిగించి బస్ స్టాండ్ ఆవరణ నుండి కాలేజీ గ్రౌండ్ మీదుగా జెడ్పీ హెచ్ ఎస్ గర్ల్స్ పాఠశాల గ్రౌండ్ వరకు రన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజబాబు. సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి.సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. క్రీడల యొక్క ప్రాముఖ్యతను తెలుపుతు రా బోయే రోజుల్లో విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని మహదేవపూర్ మండలా నికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం అనిల్ కుమార్. పిడి గురిసింగ పూర్ణిమ. ప్రధానఉపాధ్యాయులు.బి రాజిరెడ్డి.ఇన్చార్జిహెచ్ హెచ్ఎం పసుల శంకర్. రిటైర్డ్ పిటి అంకమ్మ. ఉపాధ్యాయులు మడక మధు. సరిత . బి తిరుపతిరెడ్డి. ఆర్ తిరుపతి. శరత్. మల్లేశం .సీనియర్ క్రీడాకారులు వెంకటేశ్వర్లు. విజయ్. లక్ష్మణ్ పాల్గొన్నారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు. పాల్గొన్నారు.

## ఇందిరమ్మ పేరుతో సొంతయింటి కల



**పెంచికల్ పేట్ ఆగస్టు 30,(జనంసాక్షి):** పేదలకు సొంతయింటి కళను నెరవేర్చ లానే ఉద్దేశం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఇల్లులేని నిరుపేదలకు, ఇందిరమ్మ పేరుతో, ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్, దీపక్ తివారి అన్నారు. మండల ంలోని ఎల్కపల్లి గ్రామపంచాయతీ లోని ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో నేరుగా, మాట్లాడుతూ, ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలని, నిర్మించడంలో ఆర్థిక ఇబ్బందులు ఉంటే, డీ. ఆర్. డీ. తో మాట్లాడి, ఆర్థిక సహాయాన్ని అందించే విదంగా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఆల్బర్ట్, హౌసింగ్ ఏ. ఈ.సందీప్, ఏ. పీ. ఓ, సతీష్, పంచాయతీ కార్యదర్శులు, చంద్రశేఖర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బుగులు వెంకటేశ్వరస్వామి వార కళ్యాణం



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 30 (జనంసాక్షి) :** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రావణమాసం శనివారం రోజును పురస్కరించుకొని శ్రీ స్వామి వారి వార కల్యాణము వేదమంత్రోచరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆఖరి శ్రావణ మాస శనివారం కావడం తో వివిధ గ్రామాల నుండి పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవా లయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్తల మండలి సభ్యులు రత్నాకర్ రెడ్డి, డాక్టర్ వేముల వెంకటేశ్వర్లు, గణగోని రమేశ్, రత్నాకర్ రెడ్డి దేవాలయ ఈవో లక్ష్మీప్రసన్న, సూపరిండెంట్ వెంకటయ్య, ప్రధాన అర్చ కుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ,అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, కృష్ణా, మహేష్, రాజ శేఖర్, అన్నప్రసాద దాతలు కడరీ దిలీప్ రెడ్డి, కల్పన , జయపాల్ రెడ్డి వివిధ గ్రామాల భక్తు లు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సహకరించాలి

**పాలకుర్తి, ఆగస్టు 30(జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని ఎంపీడీవో రవీందర్, తహసీల్దార్ నాగేశ్వరాచారి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో వార్డుల వారిగా ఓటర్ లిస్టులను ప్రదర్శించినట్లు వివరించారు. ఒక కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే వార్డులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. వేర్వేరు వార్డులో నమోదు అయితే సవరించేందుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, కత్తి సైదులు, గణేష్, కాంగ్రెస్ నాయకులు పెనుగొండ రమేష్, పన్నీరు వెంకన్న, ఎడవెల్లి సోంమలయ్య, కమ్మగాని పరమేశ్వర్, కమ్మగాని నాగయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు మారం ఉన్నారు.



## ఆపన్నహస్తం కోసం ఎదురు చూపు

**ఏటూరునాగారం,ఆగష్టు 30(జనంసాక్షి):** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లోని గుర్రేవుల గ్రామంకు చెందిన చెన్నూరు స్వరూప భర్త సారయ్య గత రెండు నెలల నుండి గొంతు నొప్పి రాగ ఇటీవల వారం రోజుల క్రితం హన్మకొండ కూరపాటి మల్టి స్పెషాలిటి ప్రవేట్ హాస్పిటల్లో జాయిన్ చేపించారు. టెస్టులు చేసి గొంతులో గడ్డలు అయ్యాయని డాక్టర్స్ చెప్పి ఆపరే షన్ చేయవలసిందిగా వైద్యులు తెలిపారు. ఒక్క రోజు ముందు ఆపరేషన్ అయ్యింది డిశార్జి చేయాలంటే హాస్పిటల్ లో 1,00000 రూపాయలు కట్టవలసి ఉంది. స్వరూప భర్త సార య్య కూలి చేస్తే కుటుంబం గడవని పరిస్థితి, హాస్పిటల్ లక్ష రూపా యలు కట్టే స్థోమత లేకపోవడం తో దాతలు ఆర్థిక సహాయంతమ కుటుంబాన్ని ఆదుకోవాలని స్థితిలో వేడుకుంటున్నారు.

## తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయుల జేఏసీ సంఘం ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ



**మహదేవపూర్ ఆగస్టు 30(జనంసాక్షి):** తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయుల జేఏసీ సంఘం ఆధ్వర్యంలో మహదేవపూర్ మండల కేంద్రంలోని ఎంఆర్సి వద్ద కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు బి తిరుపతిరెడ్డి .ప్రభాకర్ రెడ్డి . మడక మధు. మాట్లాడుతూ వచ్చేనెల 1 తేదీ సోమవారం హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద నిర్వహిస్తున్న పాత పెన్షన్ సాధన పోరాట సభ తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ గేజిటెడ్ అధికారుల కార్మిక పెన్షనర్ల సంయుక్త కార్యచరణ కమిటీ 206 సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబోయే కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు బి తిరుపతి రెడ్డి ప్రభాకర్ రెడ్డి ఏం మధు సారంగపాణి దేవేందర్ రెడ్డి రాజయ్య. సునీల్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి. కళ్యాణి ఆర్ తిరుపతిరెడ్డి. ప్రధాన ఉపాధ్యాయులు సరిత. వివిధ పాఠశాలల. ఉపాధ్యాయులు. సమ్మయ్య హెూలీ భాష సుధారాణి సాంబయ్య ఈ వీరేశం రాజకుమార్ శంకర్, సరిత దేవి సుధారాణి, పూర్ణిమ, వీరేశం కుమారస్వామి వీరేశం. పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం



**చెన్నారావుపేట, ఆగస్టు 30 (జనంసాక్షి):** రాజకీయ పార్టీల నాయకులతో మండల పరిషత్ సూపరిండెంట్ ఆయేషా పర్వీన్ సమావేశాన్ని నిర్వహించారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు సందర్భంగా పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితాలపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలు, ఓటరు లిస్టులకు సంబంధించిన తప్పొప్పుల సవరణకు సంబంధించిన అంశాలపై సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ , వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ఏకరూప దుస్తువుల పంపిణీ

**ఖానాపూర్ ఆగస్టు 30 (జనంసాక్షి):** ఐసిడియస్ ఖానాపూర్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు సిడిపిఓ నాగలక్ష్మి ఏకరూప దుస్తువులను పంపిణీ చేశారు. శనివారం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడారు. అంగన్వాడీలు సమయపాలన పాటించాలని మెనూ ప్రకారం చిన్నారులకు అన్ని విధాలుగా సమకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీలతతో పాటు కార్యాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి : గడ్డం శ్రీనివాస్

**పెన్షన్ ప్రతి ఉద్యోగి హక్కు.... భిక్ష కాదు**

**మంగపేట ఆగస్ట్ 30(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సిపిఎస్ ను వెంటనే రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని డిఫరెంట్లీ ఏ బుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయల పైన సిపిఎస్ విధానం (కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) ను 2004 సెప్టెంబర్01 నుండి విధులలో జాయిన్ అయిన ఉద్యోగ, ఉపాధ్యాయుల అందరికీ పెన్షన్ లేకుండా అప్పటి పాత ప్రభుత్వం ఈ స్కీం అమలు చేసి ఉద్యోగులను అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విషయాన్ని పూర్తిగా పరిశీలన చేసి సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ (ఓల్డ్ పెన్షన్ స్కీమ్) విధానంలోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పంచ కప్పు శ్రీనివాస్, కోశాధికారి తీగల రజిత, వెంకటేశ్వర్లు, రఘు, పఠానాస్మా బేగం, వెంకట నరేష్, జగన్మోహన్, నరేందర్ రెడ్డి, తదితరులు



పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడిగా లోకేష్ యాదవ్



**భూపాలపల్లి, ఆగస్టు 30 (జనం సాక్షి):** భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి పట్టణ ఉపాధ్యక్షుడిగా లోకేష్ యాదవ్ నియామకం. భూపాలపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లోకేష్ యాదవ్ మాట్లాడుతూ . నా నియామకానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వానికి , భూపాలపల్లి పట్టణ నాయకత్వానికి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి , జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిషేధర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్ ,మండల అధ్యక్షులు గీస సంపత్ కుమార్ , కార్యకర్తలకు అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానీ నాపై నమ్మకంతో బీజేపీ అర్బన్ ఉపాధ్యక్షుడుగా బాధ్యతలు ఇచ్చినందుకు భూపాల్ పల్లి అర్బన్‌లో బీజేపీ పార్టీ అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర అధికార ప్రతిని కీర్తి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ పదవి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## యువత విద్యతోపాటు కళాత్మక అంశాలు అలవర్చుకోవాలి

**ఎంఈఓ కొడెపాక రఘుపతి**

**చిట్యాల ఆగస్టు 30 (జనంసాక్షి) :** నేటి యువత విద్యతోపాటు కళాత్మక అంశాలు అలవర్చుకోవాలని ఎంఈఓ కోడెపాక రఘుపతి అన్నారు. శనివారం మండల స్థాయిలో నృత్యం, సంగీతం, చిత్రకళ ,కథలు చెప్పటం వంటి అంశాల్లో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వైభవంగా కళాత్మవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూకల్ ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ హాజరయ్యారు. మండలంలోని ఉన్నత పాఠశాల ఇంటర్మీడియట్ చదివే విద్యార్థిని విద్యార్థులు వివిధ అంశాలలో ప్రావీణ్యాన్ని చూపించటానికి పోటీ పడగా చూపరులను ఆకట్టుకున్నాయి.

## బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్**

**లక్షెట్టిపేట ఆగస్టు 30 (జనం సాక్షి) :** బాధితులు, ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల డీసీపీ లక్షెట్టిపేట్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న డీసీపీ పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఈ తనిఖీల్లో భాగంగా డిసీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని డిసిపి అడిగి తెలుసుకున్నారు.

## దేవరంపల్లి వినాయకుని అన్నదాన వితరణకు హాజరైన పుట్ట మధుకర్

**కాటారం ఆగస్టు 30 (జనం సాక్షి ):** కాటారం మండలం దేవరామ్ పల్లి గ్రామంలో తెనుగు వాడలో ఏర్పాటు చేసిన వినాయకుని దగ్గర జనగాం రాజబాపు, భాస్కర్ గార్లు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జక్కు రాకేష్, జోడు శ్రీనివాస్,పంతకాని సదువలి, నరివేద్ది శ్రీనివాస్, మెడిగడ్డ దుర్గారావు, అన్నావేనా ప్రదీప్, అన్నావేనా రవీందర్, కామిడి ప్రమోద్, తుటి మనోహర్, గాజుల విక్రమ్ కుమార్, జిమ్మిడా వంశీ, కొండపర్తి, మురహరి,సోదరి తిరుమలేష్,చిగురు సమ్మయ్య,



కట్కామ్ సదయ్య,కట్కామ్ మాధవరెడ్డి,దోమ రాజేందర్,దుర్గం సాగర్ అన్నావేనా అజయ్,శనిగరం సాగర్ బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీస్ రద్దు మా ధ్యేయం : ఉపాధ్యాయుల డిమాండ్

**టేకుమట్ల ఆగస్టు 30 (జనంసాక్షి) :** సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా టీజీజాక్ ఆధ్వర్యంలో టేకుమట్ల మండలంలోని వెలిశాల కాంప్లెక్స్లో కాంప్లెక్స్ హెచ్ఎం ప్రసాద్ సార్ చేతుల మీదుగా కరపత్రం ఆవిష్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొని సీపీస్ ను అంతం చేసే వరకు పోరాడాలని పిలుపునివ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో హాజరైన వివిధ సంఘాల నాయకులు పి ఆర్ టి యు తెలంగాణ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రాకేష్ రెడ్డి, టీజీసీపీసేయు భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రఘు, టీపీటీఫ్ టేకుమట్లమండల అధ్యక్షుడు అశోక్, డీటీఫ్ టేకుమట్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమేష్, మోయిన్, ఎస్ టి యు టేకుమట్ల మండల బాధ్యుడు ఆనంద్, పిఆర్‌టియు టీఎస్ టేకుమట్ల మండల ప్రధాన కార్యదర్శి సునీల్, వివిధ సంఘాల ఉపాధ్యాయులు జగన్నాథం, గిరిబాబు ,సుమన్, ప్రవీణ్, రమేష్ ,జగన్, తిరుపతి వెంకన్న ,రెహమునిస ,సుమత రజిత, శ్వేత తదితర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## రైతులు నానో ఎరువుల వాడండి పర్యావరణాన్ని కాపాడండి

**రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయ అధికారి శ్రీజ**

**మల్హర్, ఆగస్టు 30(జనం సాక్షి) :** నానో ఎరువులు అనేవి ఆధునిక వ్యవసాయ రంగంలో ఒక విప్లవాత్మక ఆవిష్కరణ అని ఇవి సాంప్రదాయ ఎరువుల మాదిరిగా కాకుండా, నానో టెక్నాలజీ ఆధారంగా తయారవుతాయని వాటి వాడకం వల్ల నేరుగా పంటనిచ్చే మొక్కలు గ్రహిస్తాయని అన్నారు. దీనివల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి బొల్లపెల్లి శ్రీజ అన్నారు. శనివారం మండలం లోని కొయ్యూరు గ్రామంలో రైతులకు నానో ఎరువుల వాడకం పై,వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. ఈ ఎరువులను సాధారణంగా ద్రవ రూపంలోఉంటాయి కాబట్టి పంట ఆకులపై పిచికారీ చేయాలని తెలిపారు. ఒక లీటర్ నీటికి మూడు నుంచి నాలుగు మిల్లీలీటర్ల నానో యూరియాను వాడి



పిచికారి చేసుకోవాలన్నారు. నానో యూరియా, నానో డిఏపీల ఉపయోగాల గురించి తెలుపుతూ పోషకాల వినియోగ సామర్థ్యం పెరుగుతుందని,సాంప్రదాయ యూరియా, డిఏపీలు వాడినప్పుడు, అందులో పోషకాలు చాలా వరకు భూమిలో వృధా అవుతాయి కానీ నానో ఎరువుల కణాలు చాలా చిన్నవిగా ఉండటం వల్ల, అవి మొక్కల ఆకుల ద్వారా సులభంగా గ్రహించబడతాయి.రైతులు అధిక లాభాలు పొందుతూ, పర్యావరణాన్ని కాపాడాలని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షుడిగా ముత్నేని చంద్రశేఖర్



**నల్లబెల్లి, ఆగస్టు 30 (జనంసాక్షి):** నల్లబెల్లి మండల బీఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడిగా నారక్కపేట గ్రామానికి చెందిన ముత్నేని చంద్రశేఖర్ ను బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల యూత్ ఉపాధ్యక్షుడి ఎన్నుకున్నట్లు చెప్పారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని తెలిపారు. అనంతరం నూతన ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి, బీఆర్ఎస్ మండల కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.



## భక్తి మార్గంతోనే శాంతి, సౌభ్రాతృత్వం

● **మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు**

**మంచిర్యాల ప్రతినిధి (జనంసాక్షి) :** భక్తి మార్గం తోనే సమాజం లో శాంతి,సౌభ్రాతృత్వం, మానసిక ప్రశాంతత నెలకొంటుందని మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో అంజనీ పుత్ర సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన గణ నాథుని సన్నిధిలో మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంజనిపుత్ర సంస్థ ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆర్డీవో శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సమాజంలో ప్రతీ ఒక్కరూ భక్తి మార్గంలో పయనించి సమాజంలో మార్పు తీసుకు రావాలన్నారు. అంజనీపుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవిని అభినందించారు.మార్పు తీసుకు రావాలన్నారు అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ సమాజ సేవ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. నవరాత్రులలో ప్రతిరోజు 2 నుండి 3 వేల మందికి అన్న తీర్థప్రసాదాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, డైరెక్టర్ లు, సంస్థ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఆదివాసులను గిరిజనులను వేరు చేయాలని చూస్తే ఊరుకోం

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గుగులోత్ మధు నాయక్**



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 30 ( జనం సాక్షి ) :** భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆదివాసులను గిరిజనులను వేరుచేయాలనిచూస్తే ఊరుకునేది లేదని భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని గిరిజన మోర్చా జిల్లా మాజీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గుగులోత్ మధు నాయక్ అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుగులోత్ మధు నాయక్ మాట్లాడుతూ ఆదివాసీలు గిరిజనుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖర్యాన్ని తెలియజేయాలని, లేనియెడల రేపు జరగబోయే స్థానిక ఎలక్షన్లో ఓటమిని చూస్తారని అన్నారు. ఆదివాసులను- లంబాడాలు అన్నదమ్ముల ఉండే మాకు చిచ్చు పెట్టాలనుకుంటున్న తెల్లం వెంకట్రావు తన తీరు మార్చుకోవాలని , భవిష్య త్ కార్యాచరణ చూస్తారని, ఈ విషయాన్ని వెంటనే తిరస్కరించాలని లేనియెడల గిరిజనులు,బంజారాలు లక్షలాది మందితో మీ ఇంటిని ముట్టడిస్తామని అన్నా రు. ఈ సమావేశాలను గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ప్రాంతం పరిశీలించిన అధికారులు

**పరకాల, ఆగస్టు 30 (జనం సాక్షి):** పరకాల పురపాలక సంఘం పరిధిలోని గణపతి నవరాత్రుల ఉత్సవాల అనంతరం నిమజ్జన ప్రాంతాన్ని అధికారులు ఆర్డీఓ కే. నారాయణ, ఏసీపి సతీష్ బాబు, మునిసిపల్ కమిషనర్ కే. సుష్మ, తహసిల్దార్ విజయలక్ష్మి, విద్యుత్ ఏఈ రాజ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణ శివారులోని చలి వాగు ప్రాంతంలో క్రేన్, లైటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. జెసిబి ఉపయోగించి ముళ్ల పోదలను తొలగించి, నిమజ్జన ప్రాంతంలో సిబ్బందిని సమకూర్చి బార్కెట్లు నిర్మాణం చేపట్టాలని సూచించారు. పట్టణంలోని ప్రతి వార్డులో గల గుంతలు పడ్డ రోడ్లను పూడ్చుడం వంటి పనులపై చర్చించి పలు సూచనలు చేశారు. రోడ్ల పక్కన వ్యవసాయ బావుల వద్ద హెచ్చరిక పోర్టులు ఏర్పాటు చేయాలని అన్నారు.